ANN తెలుగు
Follow: @ANNTELUGU
06-02-2025
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 66 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



తెలంగాణ ఆణిముత్యం గొంగడి త్రిషకు..

## కోటి రూపాయల బహుమతి ప్రకటించిన సీఎం

క్రికెటర్ శృతి, హెడ్ కోచ్ నౌషీన్‌లకు రూ. 10 లక్షల చొప్పున నజరానా

వివరాలు 2లో

టాప్ న్యూస్

### రేవంతన్న సక్సెస్.. జగనన్న ఫెయిల్



- తెలంగాణ సర్వే దేశానికి దిక్సూచి
- రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనం
- షర్మిల సంచలన వ్యాఖ్యలు
- చంద్రబాబు ముందు కొత్త డిమాండ్

03

### వామపక్ష వేదిక ఏర్పాటుకు కృషి చేస్తాం



- ప్రజాఉద్యమాలతో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతాం
- స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- వామపక్ష పార్టీలున్న చోట పరస్పర సహకారం
- మీట్ ది మీడియాలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

02

### టీడీపీలో మంగ్లీ చిచ్చు



- సింగర్ మంగ్లీతో అరసవెల్లి సూర్యనారాయణుడ్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- మండిపడుతున్న టీడీపీ కేడర్

02



### కుల గణనతో దేశం చూపు తెలంగాణ వైపు

- సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

02



### సభలో మమ్మల్ని బుల్డోజ్ చేశారు

- మేం గొర్రెలం కాదు
- కాంగ్రెస్ తప్పులతో బీసీ జాతికి అన్యాయం జరిగింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫైర్

02




### అధ్యాత్మిక వేడుక మహా కుంభ మేళ

- ప్రయాగ్ రాజ్ లో ప్రధాని మోడీ, పుణ్య స్నాన
- సాదా, సీదా ఏర్పాట్లు చేసిన యూపీ ప్రభుత్వం

03

# సీఎం ఫటాఫట్

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో నేడు ప్రత్యేక సమావేశం



- మంత్రులకు హెచ్చరిక.. స్థానికంలో గెలవాలిక
- ఎమ్మెల్యేల వినతులకు అగ్రప్రాధాన్యం
- మార్పులేకుంటే.. మార్పు తప్పదు
- ఇక నుండి సీఎం రేవంత్ 2.0
- కీలక అంశాలపై చర్చకు హైలెవెల్ మీటింగ్
- మధ్యాహ్నం 3 నుండి రాత్రి 8గంటల దాకా వరుస సమావేశాలు
- హాజరుకానున్న పార్టీ ఇంచార్జ్ మున్షీ, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సామాజిక, ఆర్థిక సర్వేలతో సీఎంపై దేశవ్యాప్త ప్రశంసలు

"కులగణన, ఎస్సీవర్గీకరణ నివేదికల ఆమోదంతో దేశంలోనే ముందువరుసలో ఉండి ప్రశంసలందుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇపుడు పార్టీపై పడ్డారు. స్థానిక ఎన్నికలకు సీఎం ఫిక్సయ్యారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని.. ఇక షెడ్యూల్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోనున్నారు. మంత్రులతో సమస్యలుంటే, పనులు పెండింగ్ ఉంటే తక్షణ పరిష్కారానికి ఆదేశించనున్నారు. స్థానిక విజయాలకు టార్గెట్ పెట్టనున్నారు. ఎమ్మెల్యేల పనులను పెండింగ్ లో పెట్టే మంత్రులకు స్వీట్ వార్నింగ్ ఇవ్వనున్నారు."

- మహా, హైదరాబాద్


వివరాలు 3లో

### నేడు సీఎల్పీ సమావేశం

హైదరాబాద్, మహా: ఎంసిఆర్ హెచ్ ఆర్ డిలో గురువారం సీఎల్పీ సమావేశం జరగనుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై, స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేయనున్నారు.

### ఇదీ షెడ్యూల్

| మధ్యాహ్నం 3 గం.ల నుండి 4.గం వరకు | 4:15 నుండి 5:15 వరకు | 5:30 నుండి 6:30 వరకు | 6:45 నుండి 7:45 వరకు |
|---|---|---|---|
| ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ఎమ్మెల్యేలతో భేటీ | కరీంనగర్, వరంగల్ ఎమ్మెల్యేలతో మీటింగ్ | నల్గొండ, హైదరాబాద్, మెదక్ జిల్లా ఎమ్మెల్యేలతో సమావేశం | రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల ఎమ్మెల్యేలతో భేటీ |







# బీజేపీదే విక్టరీ


## తేల్చిచెప్పిన మెజారిటీ సర్వేలు

ఎగ్జిట్ పోల్స్ మొగ్గు కమలంవైపే.. ఆప్ కు హస్తిన ఓటర్ల షాక్

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కొట్టిపారేసిన ఆప్.. స్వాగతించిన బిజెపి

**ఢిల్లీ, మహా:** దాదాపు అన్ని సర్వే సంస్థలు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కమల వికాసం తథ్యమని ఢంకా భజాయించి చెప్పాయి. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. ఢిల్లీలో ఎగ్జిట్ పోల్స్ పోటాపోటీగా తమ అంచనాలు పేర్కొంటున్నాయి. టుడే చాణక్య సర్వేలో బిజెపికి 4045, ఆప్ కు 2530, కాంగ్రెస్ కు 02 స్థానాలు వస్తాయని తేలింది. ఓటింగ్ ముగిసిన నేపథ్యంలో పలు సంస్థలను ఎగ్జిట్ పోల్స్ వివరాలను ప్రకటించాయి.

మిగతా 2లో




## కార్టూ'నిజం'




# తీన్మార్‌పై వేటుకు రంగం సిద్ధం

## షోకాజ్ నోటీసిచ్చిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ

పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై క్రమశిక్షణ చర్యలకు టీపీసీసీ సిద్ధమవుతోంది. తీన్మార్ మల్లన్నకు బుధవారం క్రమశిక్షణా కమిటీ షోకాజ్ నోటీసులు జారీచేసింది. కులగణన పత్రాలు దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీ నేతలను దూషిస్తున్నందున మల్లన్నపై ముఖ్యమంత్రికి, పీసీసీ చీఫ్‌కు నేతల నుంచి భారీగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలపై కూడా అవమానకరంగా దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని ముఖ్యమంత్రికి , పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదులు చేశారు. పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న జానారెడ్డిపై కూడా వ్యాఖ్యలు చేయడం నేతలకు ఆగ్రహం తెప్పించింది. రెడ్డి కులాన్ని టార్గెట్ చేస్తూ చేసిన విమర్శలతో కాంగ్రెస్‌కు అప్రతిష్ట వస్తుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు వేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఇందులో భాగంగా షోకాజ్ నోటీసు జారీచేసింది. షోకాజ్ నోటీసు జారీతర్వాత కూడా తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిపై, నేతలపై విమర్శలు చేయడంతో పార్టీ నుండి సస్పెండ్ చేయాయాలని క్రమశిక్షణకమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.





### తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క ఫైర్

- ఎమ్మెల్సీ వ్యవహారశైలిపై తీవ్రమండిపాటు
- ముందు కాంగ్రెస్ పార్టీనా కాదా తేల్చాలి
- కులగణన ప్రతులకు నిప్పు పెట్టడం దుర్మార్గపు చర్య
- సర్వేలో పాల్గొనని వారు కులగణనపై మాట్లాడే అర్హత లేదు
- గాంధీ భవన్‌లో జరిగిన ముఖాముఖిలో పాల్గొన్న మంత్రి

వివరాలు 2లో

# సంక్షేమపథకాలకు ఇదే ఆధారం

## కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం

కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొద్దనే ఎమ్మెల్యేలతో భేటీ

దేశంలో ఇంత శాస్త్రీయంగా ఏ రాష్ట్రంలో కులగణన జరగలే

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పథకాల రూపకల్పన కులగణన ఆధారంగా చేస్తుందని కులగణన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి) తెలిపారు. బుధవారం అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ కులగణనపై ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చారు. కుల గణన సర్వే మీద కొందరు అపోహలు..అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కుల గణన సర్వే ఎలా జరిగింది అనేది ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వివరిస్తుందన్నారు.

మిగతా 2లో



# తెలంగాణ ఆణి ముత్యం గొంగడి త్రిషకు..

**కోటి రూపాయల బహుమతి ప్రకటించిన సీఎం**

**క్రికెటర్ ధృతి, హెచ్ కోచ్ నౌషీన్ లకు రూ. 10 లక్షల చొప్పున నజరానా**



**మహా :** అండర్19 మహిళ క్రికెట్ జట్టు వరుసగా రెండోసారి ప్రపంచకప్ గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈసారి ప్రపంచ కప్ గెలుచుకోవటంలో తెలంగాణకు చెందిన క్రికెటర్ త్రిష గొంగడి అద్భుత ప్రదర్శనతో కీలక పాత్ర పోషించింది. ఈ నేపథ్యంలో గొంగడి త్రిషను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తన నివాసంలో త్రిషను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా త్రిష భవిష్యత్‌లో దేశం తరఫున మరింత పెద్ద స్థాయిలో రాణించాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే గొంగడి త్రిషకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కళ్లు చెదిరే నజరానా ప్రకటించారు. త్రిషకు కోటి రూపాయల నజరానాను ప్రకటించారు. కేవలం తెలంగాణకు చెందిన త్రిషకు మాత్రమే కాకుండా మిగతా క్రికెటర్లకు కూడా తెలంగాణ ప్రభుత్వం తరఫున నజరానాలు ప్రకటించారు. అండర్ 19 వరల్డ్ కప్ జట్టు సభ్యురాలైన తెలంగాణ క్రికెటర్ ధృతి కేసరికి రూ. 10 లక్షలతో పాటు జట్టు హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ. 10 లక్షల చొప్పున రేవంత్ రెడ్డి నజరానా ప్రకటించారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ ఛైర్మన్ శివసేన రెడ్డి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష ప్రపంచ కప్ టోర్నీలో ఆల్ రౌండ్ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించటమే కాకుండా కప్ సాధించటంలో కీలక పాత్ర పోషించింది. అన్ని మ్యాచ్‌లలో దూకుడుగా ఆడి చివరి వరకు నిలబడి సత్తా చాటింది. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా త్రిష నిలవటం ఆమె ఆట తీరుకు నిదర్శనం. గొంగడి త్రిష లాంటి క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని సీఎం ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు.

# వామపక్ష వేదిక ఏర్పాటుకు కృషి చేస్తాం

- ప్రజాఉద్యమాలతో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతాం
- స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- వామపక్ష పార్టీలున్న చోట పరస్పర సహకారం
- మోడీ సర్కార్‌ది ముమ్మాటికీ పేదల వ్యతిరేక బడ్జెట్
- మీట్ ది మీడియాలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ




**హైదరాబాద్, మహా :** తెలంగాణలో వామపక్ష ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటుకు కృషి చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రకటించారు. ప్రజా ఉద్యమాలతో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామన్నారు. స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామంటూనే వామపక్ష పార్టీలు బలంగా ఉన్న చోట పరస్పర సహకారంతో ముందుకెళ్తామన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకు రావడంతో ధన, మద్య ప్రలోభాల రాజకీయాలను తిప్పి కొడతామన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ముమ్మాటికీ పేదల వ్యతిరేక బడ్జెట్ అని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీగా దేశంలోని ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్యం అందాలని తాము కోరుకుంటుంటే మోడీ సర్కారు మాత్రం ఆ రెండు రంగాలను పూర్తిగా కార్పొరేట్ల చేతుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ రెండు రంగాలకు కేవలం 4 శాతం నిధులే కేటాయించడం దానికి నిదర్శనమని చెప్పారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజె) సంయుక్త ఆధ్వర్యంలో మీట్ ది మీడియా కార్యక్రమాన్ని నిర్వహించారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని, ఫలితంగానే ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ల చేతిలో 27 శాతం సంపద పోగైందని చెప్పారు. అదానీ, అంబానీ లాంటి వాళ్లకు లక్షల కోట్ల రూపాయల సంపదను అప్పనంగా కట్టబెడుతున్న తీరును ఎండగట్టారు. దేశంలో 50 శాతం ఉన్న పేదల చేతుల్లో కేవలం 13 శాతం సంపదే ఉందని చెప్పారు. దీంతో పేదలు రక్తహీనత, పేదరికం, నిరుద్యోగం, నిత్యావసర సరుకులు ధరలు, విద్య, వైద్యం, ఇండ్లలేమి వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు పని దొరకని పరిస్థితులు ఓవైపు, వారి పిల్లలు ఉన్నత విద్యనభ్యసించినా చేసేందుకు ఉద్యోగాలు లేక ఎదుర్కొంటున్నారని చెప్పారు. మన దేశంలో ఈ అసమానతలు గత పాలకులు, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్లనే అన్నారు. మన దేశంలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కుల వివక్ష ఉందనీ, సామాజిక అసమానతలు వేల ఏండ్ల నుంచి కొనసాగుతున్నా వాటిని నిర్మూలించాలనే చిత్తశుద్ధి నేటి పాలకులకు లేదని విమర్శించారు. పైగా, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వివక్ష రూపాలను ప్రోత్సహిస్తున్న తీరును ఎండగట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీలను విస్మరించడం వల్లనే ప్రజలు ఆ పార్టీని కాదని కాంగ్రెస్‌కు అవకాశమిచ్చారనీ, కాంగ్రెస్ కూడా బీఆర్‌ఎస్ బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. రైతులకు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ మతోన్మాద రాజకీయాలపై తన వైఖరేంటో చెప్పకుండా అవకాశవాదంతో ముందుకెళ్తుందని విమర్శించారు. బీజేపీ పట్ల తన వైఖరేంటో స్పష్టపర్చాలని బీఆర్‌ఎస్‌ను డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ విస్తరించడానికి బలమైన ఉద్యమాలే కీలకం కాబోతున్నాయన్నారు. విస్తృత పోరాటాల ద్వారా ప్రజలకు చేరువవుతామని చెప్పారు. వామపక్ష పార్టీలను కలుపుకుని రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ఏర్పాటు చేసేందుకు సీపీఎంగా చొరవ తీసుకుంటామని ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీచేస్తామనీ, అదే సమయంలో సీపీఐ, ఇతర వామపక్షాలు బలంగా ఉన్న చోట్ల పరస్పర సహకారంతో ముందుకెళ్తామని ప్రకటించారు. వామపక్ష పార్టీల ఐక్యత తమకు తొలి ప్రాధాన్యం అన్నారు. సొంతంగా పార్టీ శక్తిని పెంచుకునేందుకు, విస్తరించేందుకు కార్యక్రమాలను తీసుకుని ముందుకెళ్తామని చెప్పారు.

## కుల గణనతో దేశం చూపు
# తెలంగాణ వైపు

**సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**మహా :** కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశ పెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కుల గణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే ప్రక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్‌గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.



# టీడీపీలో మంగ్లీ చిచ్చు

- సింగర్ మంగ్లీతో అరసవెల్లి సూర్యనారాయణుడ్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- మండిపడుతున్న టీడీపీ కేడర్

**మహా:** రథ సప్తమి రోజు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అరసవెల్లి సూర్యనారాయణుడ్ని దర్శించుకున్నారు. ఆయన తనతో పాటు సింగర్ మంగ్లీని కూడా తీసుకెళ్లడం ప్రస్తుతం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. దీనిపై టీడీపీ శ్రేణులు మండిపడుతున్నారు. సింగర్ మంగ్లీ వైసీపీ హయాంలో టీటీడీలో సలహాదారు పదవిలో ఉంది. అంతేకాకుండా.. గతంలో వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితంగా ఉండేది. గతంలో టీడీపీ వాళ్లు చంద్రబాబు ప్రచారం కోసం పాటలు పాడమని కోరారంట. దీనిపై నిర్మోహమాటంగా మంగ్లీ పాడనని ముఖం మీద చెప్పింది. అయితే.. అలాంటి వ్యక్తిని తీసుకుని కేంద్ర మంత్రి అరసవెల్లిలో ప్రోటోకాల్ దర్శనం కల్పించడం ఎంత వరకు కరెక్ట్ అని టీడీపీ క్యాడర్ మండిపడుతున్నారు. గతంలో ఆమె పలు సందర్భాలలో చంద్రబాబు గురించి తప్పుగా మాట్లాడారని కూడా టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. సింగర్ మంగ్లీ అరసవెల్లికి వెళ్లి వీవీఐపీ ప్రొటోకాల్ తో దర్శనం చేసుకోవడం పెద్ద దుమారానికి కారణమైందని చెప్పుకోవచ్చు.

# తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క ఫైర్



- ఎమ్మెల్సీ వ్యవహారశైలిపై తీవ్రమండిపాటు
- ముందు కాంగ్రెస్ పార్టీనా కాదా తేల్చాలి
- కులగణన ప్రతులకు నిప్పు పెట్టడం దుర్మార్గపు చర్య
- సర్వే లో పాల్గొనని వారు కులగణన పై మాట్లాడే అర్హత లేదు
- గాంధీ భవన్‌లో జరిగిన ముఖాముఖిలో పాల్గొన్న మంత్రి

**మహా, హైదరాబాద్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కులగణన ప్రతులకు నిప్పు పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడటం సహించరానిదని అన్నారు. ముందు ఆయన కాంగ్రెస్ పార్టీనా కాదా డిసైడ్ చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో బుధవారం సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలు విన్నవించుకునేందుకు గాంధీభవన్ కు వచ్చిన కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున గాంధీభవన్ కు తరలివచ్చారు. మంత్రి సీతక్క వారు చెప్పిన సమస్యలు వినడంతో పాటు కొన్ని సమస్యలకు ఫోన్ ద్వారానే తక్షణ పరిష్కారం చూపించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మల్లన్న ఎమ్మెల్సీగా గెలవడం కోసం మేము కష్ట పడ్డామన్నారు. కులగణన ప్రతులకు నిప్పు పెట్టడం దుర్మార్గపు చర్య మండిపడ్డారు.

### సర్వేలో తలసాని, పద్మారావులు ఎందుకు పాల్గొనలేదు

సర్వే లో పాల్గొనని వారు కులగణన పై మాట్లాడే అర్హత లేదని మంత్రి సీతక్క అన్నారు. లిమ్ కా బుక్ లో చోటుకోసం సర్వే పారాలు పంపారని, కానీ వెబ్‌సైట్ లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. బీసీల గురించి మాట్లాడుతన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. దేశంలో ఉన్న అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలని రాహుల్ గాంధీ కొట్లాడుతుండని మంత్రి అన్నారు.



## సంక్షేమపథకాలకు
# ఇదే ఆధారం

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత శాస్త్రీయంగా, లాజికల్ గా దేశంలోని ఏ రాష్ట్రంలో కుల గణన జరగలేదని ఉత్తమ్ తెలిపారు. కమ్యూనికేషన్ గ్యాప్ ఉండవద్దని ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కులగణనపై కేబినెట్ సబ్ కమిటీ వివరణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అన్ని కులాలకు సంబంధించిన సామాజిక ఆర్థిక సర్వే జరిగిందని, సర్వేపై ప్రజలు ఎవరికి ఇందులో అపోహలు అవసరం లేదని ఉత్తమ్ స్పష్టం చేశారు. మొదట సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చుకున్నారని..అది పబ్లిక్ డొమైన్ లో లేని డాక్యుమెంట్ అని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా చేసుకొని చేసిందేనన్నారు. కులగణన సర్వేకు సంబంధించి వ్యక్తిగత వివరాలు మినహాయించి రేపు, ఎల్లుండిలోగా పబ్లిక్ డొమైన్ లో కులాల వారిగా, ఉప కులాల వివరాలను జిల్లాల వారిగా పెడతామని ఉత్తమ్ వెల్లడించారు. సర్వేపై అపోహలు, అనుమానాలు ఉన్న కుల సంఘాల నేతలను పిలిచి వారితో చర్చించి అపోహలను నివృత్తి చేస్తామన్నారు. కుల గణన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, సబ్ కమిటీ కో చైర్మన్ దామోదర్ రాజా నరసింహ, సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క , టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, విప్ ఆది శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# ఢిల్లీలో బీజేపీదే విక్టరీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ సారి ఢిల్లీ పీఠం బీజేపీదేనని మెజారిటీ సంస్థల ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. జేవీసీ పోల్ బీజేపీకి 39 45, ఆమ్ ఆద్మీ పార్టీకి 3231, కాంగ్రెస్‌కు 02 సీట్లు వస్తాయని అంచనా వేసింది. టైమ్స్ నౌ బీజేపీకి 3945, ఆప్‌కి 2231, కాంగ్రెస్‌కు 02 సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్‌స్‌లో పేర్కొంది. మ్యాట్రిక్స్ సంస్థ ఆప్‌కు 3237, బీజేపీకి 3540, కాంగ్రెస్‌కు 01 వస్తాయని అంచనా వేసింది. చాణక్య స్ట్రాటజీ సర్వే ఆప్‌కు 2528, బీజేపీకి 39,45, కాంగ్రెస్‌కు 23 సీట్లు వస్తాయని చెప్పింది. పీపుల్స్ పల్స్ కాంగ్రెస్‌కు ఆప్‌కు 1019, బీజేపీకి 51 60 వస్తాయని అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ ఆప్‌కు 2529, బీజేపీకి 4044, కాంగ్రెస్‌కు 0 ఒక స్థానాల్లో గెలిచే అవకాశాలున్నాయని అంచనా వేశాయి. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీలో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. ఈ సారి మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి బరిలోకి దిగారు. కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్, బీజేపీకి చెందిన ప్రవేశ్ వర్మ సైతం ఇదే స్థానం నుంచి బరిలోకి దిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు గెలిచే అవకాశాలున్నాయో చెబుతూ 'ఎగ్జిట్ పోల్స్' అంచనాలు వెలువడటంపై ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ స్పందించాయి. ఆప్ పనితీరును పోల్‌స్టర్లు ఎప్పుడూ తక్కువగా అంచనా వేస్తుంటారని, వాస్తవ ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగానే ఉంటాయని ఆప్ పేర్కొంది. మరోవైపు, ప్రజలు మార్పును కోరుకుంటున్నారనే విషయాన్ని ఎగ్జిట్ పోల్స్ తేటతెల్లం



చేశాయని బీజేపీ స్పందించింది.

**చారిత్రక విజయం ఆప్‌దే- జాతీయ ప్రతినిధి రీనా గుప్తా**

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను 'ఆప్' జాతీయ ప్రతినిధి రీనా గుప్తా కొట్టివేశారు. అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆప్‌ను ఎగ్జిట్‌పోల్స్ ఎప్పుడూ తక్కువగానే అంచనా వేస్తుంటాయని, కానీ వాస్తవ ఫలితాల్లో పోల్‌స్టర్ల అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయని అన్నారు. 2013, 2015, 2020లోనూ చాలా తక్కువ సంఖ్యలో ఆప్‌కు సీట్లు అంచనా వేశారని, వాస్తవ ఫలితాల్లో గరిష్ట స్థాయిలో ఆప్ సీట్లు గెలుచుకుందని గుర్తు చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో 'ఆప్'కు ఓటేశారని, ఆప్ చారిత్రక విజయం నమోదు చేసుకోనుందని, నాలుగోసారి అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవిని చేపట్టడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**మార్పును కోరుకున్న ప్రజలు: బీజేపీ**

ఎగ్జిట్స్ పోల్స్ అంచనాలను స్వాగతిస్తున్నట్టు బీజేపీ ఢిల్లీ విభాగం అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ చెప్పారు. బీజేపీని గెలిపించాలని, మార్పు కావాలని ఢిల్లీ ప్రజలు చాలాకాలం క్రితమే స్థిరనిశ్చయానికి వచ్చారని చెప్పారు. అవినీతి రహిత పాలనను ఢిల్లీవాసులు కోరుకుంటున్నారని, బీజేపీ కార్యకర్తలు సైతం అవినీతికి వ్యతిరేకంగా ఎంతో అంకితభావంతో ప్రచారం సాగించారని అన్నారు. ఆప్ అధికారం కోల్పోనుందని, 25 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం బీజేపీ కైవసం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడనున్నాయి.

# సభలో మమ్మల్ని బుల్డోజ్ చేశారు

## మేం గొర్రెలం కాదు

- కాంగ్రెస్ తప్పలతో బీసీ జాతికి అన్యాయం జరిగింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫైర్

**మహా :** రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా నడుస్తున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇదే క్రమంలో రేవంత్ రెడ్డి సర్కార్ కులగణనకు సంబంధించిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టగా దీనిపై కూడా రాజకీయ రచ్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ పని చేస్తే తామే స్వయంగా శాలువా కప్పి సన్మానం చేస్తామని గంగుల కమలాకర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన గంగుల కమలాకర్ కులగణన నివేదికపై కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి



కాంగ్రెస్ పార్టీ బీసీల వ్యతిరేకి అని ఆరోపించిన గంగుల కమలాకర్ అసెంబ్లీలో పెట్టిన కులగణన నివేదిక ఓ బోగస్ అని కీలక కామెంట్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులతో బీసీ జాతికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. సభలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి బీసీల లెక్కలపై మమ్మల్ని బుల్డోజ్ చేసే ప్రయత్నం చేశారన్నారు. బుల్డోజ్ చేస్తే భయపడటానికి తాము గొర్రెలమా అంటూ ప్రశ్నించారు. మరోవైపు పదేళ్లకు గానూ 13 శాతం జనాభా పెరుగుదల ఉంటుందని, ఆ ప్రకారం 4 కోట్ల 25 లక్షల జనాభా ఉంటుంది కానీ 3 కోట్ల 75 లక్షల జనాభాకే కులగణన పరిమితం చేసిందని గంగుల కమలాకర్ చెప్పుకొచ్చారు. దాదాపు 50 లక్షల బీసీ జనాభాను మింగేశారన్నారు. ముస్లింలను కలపకుండానే బీసీల జనాభా 56 శాతంపైనే ఉంటుందని రేవంత్ రెడ్డి మాత్రం కేవలం 46 శాతం చూపారని తెలిపారు. అన్ని కులాల శాతం పెరిగి, బీసీల జనాభాను మాత్రం కావాలనే పది శాతం తగ్గించారని గంగుల కమలాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ పాలకులకు బీసీలంటే భయమన్నారు. మిగతా కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలను తొక్కేసినట్టే రేవంత్ సర్కారు కూడా తొక్కేస్తోందన్నారు. తెలంగాణలో రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ సర్వే చేస్తే బీసీల జనాభా 56 శాతం వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కులాల వారీగా జనాభా ఎంతో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీల మీద చాలా ప్రేమ ఉన్నట్లు మాట్లాడారని, తనను పేరు పెట్టి పిలిచి మరి మాట్లాడారని గంగుల కమలాకర్ తెలిపారు. నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే బీసీలను 46 శాతం నుంచి 56 శాతానికి పెంచితే రేవంత్ రెడ్డికి తామే శాలువా కప్పి సన్మానిస్తామని గంగుల కమలాకర్ కామెంట్ చేశారు.

# సీఎం ఫటాఫట్

**హైదరాబాద్, మహా:** కులగణన, ఎస్సీవర్గీకరణ నివేదికల ఆమోదంతో దేశంలోనే ముందువరుసలో ఉండి ప్రశంసలందుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇపుడు పార్టీపై పడ్డారు. స్థానిక ఎన్నికలకు సీఎం ఫిక్సయ్యారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని.. ఇక షెడ్యూల్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోనున్నారు. మంత్రులతో సమస్యలుంటే, పనులు పెండింగ్ ఉంటే తక్షణ పరిష్కారానికి ఆదేశించనున్నారు. స్థానిక విజయాలకు టార్గెట్ పెట్టనున్నారు. ఎమ్మెల్యేల పనులను పెండింగ్ లో పెట్టే మంత్రులకు స్వీట్ వార్నింగ్ ఇవ్వనున్నారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించకుంటే, ఎమ్మెల్యేలకు సంబంధించి నియోజకవర్గ పనులను పెండింగ్ లో పెడితే ఇబ్బందులు తప్పవని, మళ్ళీ ప్రభుత్వం రావాలంటే కఠినంగా ఉండాలని సీఎం రేవంత్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఐటీసీ కోహినూర్ ఎమ్మెల్యేల మీటింగ్, ఫిరాయింపు ఎమ్మెల్యేల మీటింగ్ ల నేపథ్యంలో ప్రభుత్వం ఒక్కసారిగా అప్రమత్తమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక భేటీ నిర్వహించి ఒక్కొక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడనున్నారు. ఎంతోకాలంగా జిల్లాల వారీ సమావేశాలు నిర్వహించాలని భావించినా పని ఒత్తిడి కారణంగా వాయిదాపడ్డాయి. ఇపుడు స్థానిక ఎన్నికల నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేల అభిప్రాయాలు



తెలుసుకోవాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశముంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేల అభిప్రాయాలు సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోనున్నారు. పార్టీ కమిటీలు కూడా ఏర్పాటుచేస్తున్నందున, క్షేత్రస్థాయి నుండి పార్టీలోఉత్సాహం నింపే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చెబుతారు. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని నిర్దేశించనున్నారు. స్పష్టమైన ఎజెండా తో సీఎం సమావేశానికి పూనుకున్నారు. మరోవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ సమావేశం నేపథ్యంలో హైదరాబాద్ చేరుకోగా, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా సమావేశంలో పాల్గొంటారు. ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తారు.

**ఇదీ అజెండా**

మహా పత్రికకు అందిన సమాచారం ప్రకారం ఎమ్మెల్యేల సమావేశం ఎజెండా ఇదీ

1. టీచర్ ఎమ్మెల్సీలపై అభిప్రాయం తెలుసుకుంటారు. ఎవరికి మద్దతివ్వాలనే అంశంపై నిర్ధారణకు వస్తారు.
2. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలపై కూడా అభిప్రాయాలు తెలుసుకుంటారు.
3. స్థానిక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతను తెలుసుకుంటారు. ఎన్నికలకు సంబంధించి ఖచ్చిత విజయాలకు లక్ష్యాలు నిర్దేశిస్తారు.
4. నియోజకవర్గాల్లో పెండింగ్ పనులు, అభిప్రాయాలు తెలుసుకుని మంత్రులతో సమన్వయలోపాలుంటే చక్కదిద్దుతారు.
5. మంత్రులకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇస్తారు. ఆరోపణలున్నవారికి, పనిచేయకుంటే పనిష్మెంట్ ఉంటుందన్న సంకేతాన్ని పంపుతారు.
6. కులగణన, ఎస్సీవర్గీకరణ కు సంబంధించిన అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని నిర్దేశిస్తారు.
7. ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ, రేషన్ కార్డుల అంశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తారు.

# రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ

## తెలంగాణలో అసమగ్రంగా జరిగిన కులగణన

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ కూడా గ్యారెంటీలుగా




**మహా:** లక్షలాది మంది వివరాలు సేకరించకుండానే కులగణన సర్వేను తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పూర్తిచేసిందని రాహుల్ గాంధీ లోక్ సభలో పేర్కొనడం పార్లమెంటును తప్పుదోవ పట్టించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1 కోటి 85 లక్షలుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా వచ్చిందని గుర్తుచేశారు. ఇక మైనారిటీల్లో ఉన్న బీసీలను కూడా కలిపితే బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తరువాత కాంగ్రెస్ సర్కారు కులగణన సర్వేలో బీసీల జనాభా 1 కోటి 64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని కేటిఆర్ సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. గత దశాబ్దకాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని కేటీఆర్ స్పష్టంచేశారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తై పోయినట్టు సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో రాహుల్ పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదని తేలిపోయిందని కేటిఆర్ స్పష్టంచేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని రాహుల్ గాంధీని కేటిఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని స్పష్టంచేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది టైమ్ లోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్ లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్ ను వెంటడాటం ఖాయమని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలో అమలుచేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటిఆర్ నిలదీశారు. ఈ కులగణన సర్వేను కూడా ఇతర రాష్ట్రాల్లో వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్ లో దీని ప్రస్థావన తెచ్చారని మండిపడ్డారు. కులగణనలో దొర్లిన దారుణమైన తప్పులను సవరించాల్సిన బాధ్యతను మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణలోని బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పుల తడక అని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని స్పష్టంచేశారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్సర్కారు తీవ్రమైన అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి.. బీసీల జనాభా తగ్గడం.. ఎలా సాధ్యమో చెప్పగలరా అని రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారుచేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీలపట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కులగణనలో చూపిన ఈ తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్ ను దేశవ్యాప్తంగా అమలుచేయాలని రాహుల్ కోరడం మరో విడ్డూరమని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని, బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటిఆర్ తేల్చిచెప్పారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తరువాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలను నమ్మరని కేటీఆర్ కుండబద్దలు కొట్టారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిన నేపథ్యంలో.. తెలంగాణలోని బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటిఆర్ డిమాండ్ చేశారు.

# అధ్యాత్మిక వేదుక మహాకుంభ మేళ

## ప్రయాగ్ రాజ్‌లో ప్రధాని మోడీ, పుణ్య స్నానం

## సాదా, సీదా ఏర్పాట్లు చేసిన యూపీ ప్రభుత్వం



**మహా :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రధాని మోదీ బుధవారం హాజరయ్యారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ వెళ్లారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతో పాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మౌని అమావాస్య రోజు జరిగిన తక్కిసలాట ఘటన తర్వాత ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రయాగ్ రాజ్ పండగపై మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించింది. అంతకు ముందు అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఘటనమల నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ భద్రతపై చర్చ మొదలైన తరుణంలో ప్రధాని పుణ్యస్నానం కోసం వస్తున్నారన్న సమాచారంతో మరింత అప్రమత్తమైన యూపీ ప్రభుత్వం ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా సింపుల్ గా ఏర్పాట్లను చేసింది. సాధారణ భక్తుల పుణ్యస్నానాలకు ఎలాంటి ఆచకం లేకుండా ఛర్యలు తీసుకుంది. అంతేకాకుండా ప్రధాని రాకను ముందుగా ప్రకటించకుండా జాగ్రత్త పడింది. ప్రధాని వస్తే భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చే అవకాసం ఉన్న నేపథ్యంలో యూపీ ప్రభుత్వం సాదా సీదా ఏర్పాట్లను చేసింది. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతో పాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.



# రేవంతన్న సక్సెస్.. జగనన్న ఫెయిల్

- తెలంగాణ సర్వే దేశానికి దిక్సూచి
- రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనం
- షర్మిల సంచలన వ్యాఖ్యలు
- చంద్రబాబు ముందు కొత్త డిమాండ్

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కొనియాడారు. ఇదో చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అన్నారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు, అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచే అంశమన్నారు. ఏపీలో సైతం ఇదే పరిస్థితి ఉందని, ఆంధ్రప్రదేశ్ లో కూడా కులగణన చేపట్టాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కుల గణనపై ప్రజల్ని తప్పదోవ పట్టించొద్దు

## మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు

## సర్వేను పారదర్శకంగా.. శాస్త్రీయంగా నిర్వహించాం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు బుధవారం హితవు పలికారు. 'కులగణన సర్వే ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటికెళ్లి వివరాలను సేకరించాం. ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించాం. అయినా.. కొందరు పనిగట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అని విమర్శించారు. 'అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ను అశాస్త్రీయంగా నిర్వహించింది. పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసింది. సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేకపోయారు. శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు. ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు. అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం. అందుకు మమ్మల్ని అభినందించాల్సింది పోయి



విమర్శించడం ఎంత వరకు సమంజసం' అంటూ ప్రశ్నించారు. 'ప్రతిపక్షాలు బీసీలపై ఇప్పుడు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికీ.. ఎప్పటికీ బీసీలకు అండగా నిలబడేది కాంగ్రెస్ పార్టీనే. మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తాం. రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు' అని స్పష్టం చేశారు. 'రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కచ్చితంగా కేటాయిస్తాం. కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుంటాం. మరి.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా..?' అంటూ ప్రశ్నించారు. 'రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశాం. అందులో కుల గణన కూడా ఒకటి. అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నా. మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహాలు సృష్టించొద్దు' అని ప్రతిపక్షాలకు సూచించారు.

# ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఆగాఖాన్ మృతి

## సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

**మహా, హైదరాబాద్ :** ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మ విభూషణ్ గ్రహీత ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ మృతి చెందిన విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రకటించింది. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. బ్రిటన్ పౌరసత్వం కలిగిన ఆగాఖాన్ స్విట్జర్లాండ్‌లో జన్మించారు. 20 ఏళ్ల వయస్సుల్లోనే 1957లో ఇస్మాయిలీ ముస్లింల 49వ వంశపారంపర్య ఇమామ్‌గా ఆగాఖాన్ నియమితులయ్యారు. వారసత్వంగా వస్తున్న గుర్రపు పెంపకంతో పాటు అనేక ఇతర వ్యాపారాల్లో రాణించిన ఆయన.. యూకే, ఫ్రాన్స్, ఐర్లాండ్ వంటి దేశాల్లో నిర్వహించే గుర్రాల రేసుల్లోనూ పాల్గొన్నారు. ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్‌హుస్సేనీ ఆగాఖాన్ IV మరణం మానవాళికి తీరని లోటని అన్నారు. గొప్ప సామాజిక వేత్త, మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని తెలిపారు.

# పాలమూరు సాగు, తాగు నీటి అవసరాలు తీర్చండి





**బెంగళూరు :** కర్నాటకలోని నారాయణపూర్ డ్యాం నుంచి 5 టీఎంసీల నీటిని విడుదల చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దారామయ్యను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ .. మంగళవారం బెంగళూర్ లో సీయం సిద్దారామయ్యను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ ను కలిసి .. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వేగంగా అడుగంటుతోందని, రోజు రోజుకూ నీటి నిల్వలు తగ్గిపోయి నీటిమట్టం పడిపోతోందని వారికి వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు, ప్రజలకు సాగు,తాగునీరు అందించే జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం నిరాశాజనకంగా ఉందని,ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ ప్రాంతం తీవ్రంగా సాగు, తాగునీటి కొరతను ఎదుర్కొంటోందని, దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఫిబ్రవరి 4, 2025 నాటికి నీటి నిల్వ తీవ్రంగా తగ్గిపోయి కేవలం 1.7 టీఎంసీకి చేరిందని, పరిస్థితి ఇలాగే సాగితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి పడిపోతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల తాగునీటి సరఫరా, పంటలకు అవసరమైన సాగునీటి అవసరాలపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడిందని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొని ఉందని, లక్షలాది మంది రైతుల జీవనోపాధిపై ప్రభావం పడుతుందని నీటి సంక్షోభంపై వారికి వివరించారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు వరప్రదాయిని అని, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, భీమా ప్రాజెక్ట్ వంటి ప్రధాన ప్రాజెక్టులకు నీటిని అందిస్తూ సాగు, తాగునీటి అవసరాలను తీరుస్తుందని తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా సుమారు 2.5 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి నీరు అందుతోందని, ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి నిల్వల తగ్గుదల కారణంగా ప్రస్తుత పంటలకు కనీసం రెండు తడులు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**30 లక్షల మంది ప్రజలకు తాగునీటి కోసం**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 30 లక్షల మంది ప్రజలు తాగునీటి కోసం పూర్తిగా ఈ నీటి వనరుపైనే ఆధారపడి ఉన్నారని, నీటి నిల్వలు తగ్గుతుండటంతో గద్వాల్, వనపర్తి, కొల్లాపూర్, దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల్లో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా వివరించారు. ఈ ప్రాంతానికి తక్షణమే నీటి విడుదల జరగకపోతే, పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతారని, అదేవిధంగా తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చి ప్రజల దాహార్తిని తీర్చడం కష్టంగా మారనుందని వివరించారు. ఇలాంటి పరిస్థితుల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు తీసుకోవాలని, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తక్షణమే 5 టీఎంసీల నీటిని విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు, డిప్యూటీ సీయంకు మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు. నీటిని విడుదల చేయడం వల్ల తాగునీటి కష్టాలు తీరుతాయని, యాసంగి పంటలకు కూడా ధోకా ఉండదని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీకే శివకుమార్.. 4 టీఎంసీల నీటి విడుదల చేస్తామని భరోసా నిచ్చినట్లు మంత్రుల బృందం తెలిపింది.

# షాద్ నగర్ ప్రైవేట్ పాఠశాలలో ఘోరం





- పాఠశాల భవనం పై నుండి దూకి పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య
- ప్రిన్సిపాల్ తిట్టాడని మనస్థాపన చెందిన విద్యార్థి నీరజ్
- బీజేపీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ కుమారుడు నీరజ్

**మహా :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ శాస్త్ర స్కూల్ భవనం పై నుండి అదేపాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నీరజ్ అనే విద్యార్థి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నీరజ్ మల్లికార్జున కాలనీకి చెందిన మరో విద్యార్థి బాల్కనీలో సాయంత్రం సమయంలో ఏదో మాట్లాడుతుండగా ప్రిన్సిపల్ ఇరువురిని తన గదిలోకి పిలిచి తీవ్రంగా మందలించినట్లు కుటుంబ సభ్యులు బాధితులు చెబుతున్నారు. దీంతో మనస్థాపానికి గురైన నీరజ్ టాయిలెట్ కోసం వెళ్తున్నట్లు చెప్పి అక్కడే భవనం పైకి ఎక్కి మొదటి అంతస్తు నుండి దూకాడు. భవనం పై నుండి కింద పడిన అపస్మారక స్థితికి చేరుకున్నాడు అయితే విద్యార్థిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా నీరజ్ అప్పటికే చనిపోయాడు. ప్రస్తుతం శాస్త్ర పాఠశాల వద్దకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, కుటుంబ సభ్యులు, అదేవిధంగా బిజెపి యువ నాయకులు వంశీచంద్ తదితరులు చేరుకొని ఘటనపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రిన్సిపల్ నిర్వాకం వల్లే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని అందె బాబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది..

EDITORIAL సంపాదకీయం

## సైనిక విమానాల్లో తరలింపు వెనుక
# భారీ వ్యూహం



ఎంత ఖర్చయినా సరే అక్రమవలసదారులను వది లేదిలేదు.. దేశం విడిచివెళ్ళాల్సిందే అంటూ ట్రంప్ వెంటబడి మరీ పంపుతున్నారు. వివిధ దేశాల నుంచి వచ్చి అమెరికాలో దశాబ్దాలుగా పాగా వేసిన అక్రమ వలసలను వారి స్వదేశాలకు పంపేస్తున్నారు అధ్యక్షుడు ట్రంప్. ఇప్పటికే ప్రారంభమైన వలసల తరలింపు చురుగ్గా కొనసాగుతోంది. ఇవాళ భారతీయ వలసలతో కూడిన సీ 17 మిలటరీ విమానం ఒకటి అమృత్ సర్ కు వచ్చింది. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం ఇలా సైనిక విమానాల్లో వలసల్ని ఎందుకు తరలిస్తోంది, వీటితో పాటు కమర్షియల్ విమానాల్ని కూడా ఎందుకు వాడుతోంద న్న చర్చ అంతర్జాతీయంగా జరుగుతోంది. అయితే దీని వెనుక ఆసక్తికరమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాలని భావించిన ట్రంప్.. వివిధ దేశాల నుంచి వచ్చి తమ దేశంలో పాగా వేసిన వారిని బహిష్కరిస్తున్నారు. అయితే ఈ బహిష్కరణలు అవమానవీయంగా ఉంటే ఆ తర్వాత ఆయా దేశాలన్నీ తమకు శత్రువులుగా మారడం ఖాయం. అందుకే ట్రంప్ ఇలా సైనిక విమానాల్లో ఎక్కించి మరీ వీరిని స్వదేశాలకు పంపుతున్నట్లు తెలుస్తోంది. తద్వారా తాము యుద్ధాలకు వాడే విమానాల్లో గౌరవ ప్రదంగానే మీ వారిని మీ దేశానికి పంపినట్లు సందేశం ఇస్తున్నారట. అలాగే కమర్షియల్ విమానాల్లో సైతం పలు దేశాల వలసల్ని వారి దేశాలకు తరలిస్తున్నారు. ఇందుకోసం ఒక్కో వలసదారుపై 4 లక్షల వరకూ ట్రంప్ సర్కార్ ఖర్చుపెడుతోందట. దీన్ని బట్టి చూస్తే ఎంత ఖర్చయినా ఫర్వాలేదు వలసలు మాత్రం ఇక్కడి నుంచి వెళ్లిపోవాల్సిందే అన్న ధోరణి ట్రంప్ లో కనిపిస్తోంది. అంతే కాదు ఆయా దేశాలకు సైతం ఇంత భారీగా ఖర్చుపెట్టి మీ వారిని మీ దేశాలకు పంపామన్న సందేశం ఇచ్చేందుకే ట్రంప్ ఇలా సైనిక, వాణిజ్య విమానాల్లో వలసల్ని పంపుతున్నట్లు తెలుస్తోంది.

## గతంలో నిజమైన ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ ఏవి ?
# చరిత్ర ఏం చెబుతోంది?

**(మహా ప్రత్యేకం):**

ఢిల్లీ ఓటర్ల గుట్టును ఎగ్జిట్ పోల్స్ ఒడిసిపట్టగలవా? గతంలో ఏం జరిగింది? ఆప్ విజయాలను గతంలో ఊహించినా ఆ భారీతనాన్ని మాత్రం సర్వేలు అంచనా వేయలేకపోయాయి. ఇపుడు కూడా అదే జరుగుతుందా? సర్వేలకు.. రియాలిటీకి తేడా ఏంటో ఫిబ్రవరి 8న చూద్దాం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ భారీగా తమ అంచనాలు చెప్పాయి. ఈ నేపథ్యంలో అసలు గతంలో 2015, 2020లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపైనా పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన అంచనాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. 2020లో సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ వాస్తవానికి దగ్గరగా వచ్చాయి. అయినా ఆప్ సీట్ల సంఖ్యను తక్కువగా అంచనా వేశాయి. సగటున ఎనిమిది సర్వేలు ఆప్‌కి 54 సీట్లు, బీజేపీకి 15 సీట్లు వస్తాయని అంచనా వేయగా..ఆప్ 62 సీట్లు గెలుచుకుంది, అప్పట్లో 8 ఎగ్జిట్ పోల్‌స్‌లో 5 ఫలితాలు వాస్తవమయ్యాయి. అంతకు ముందు 2015లో జరిగిన ఎన్నికల్లో చూస్తే ఎగ్జిట్ పోల్స్ ఆప్ విజయాన్ని అంచనా వేసినప్పటికీ దాని సైజును అంచనా వేయలేకపోయాయి. ఆరు ప్రధాన ఎగ్జిట్ పోల్స్ సగటున ఆప్ దాదాపు 45




సీట్లు సాధిస్తుందని అంచనా వేయగా.. ఆప్ 67 సీట్లు గెలిచింది. బీజేపీ 24, కాంగ్రెస్ ఒకటి గెలుస్తుందని పోల్స్ అంచనా వేస్తే.. వాస్తవానికి బిజెపికి కేవలం మూడు సీట్లు వచ్చాయి. అలాగే కాంగ్రెస్‌కు ఒక్కటి కూడా రాలేదు. అలాగే ఆప్ 60 సీట్ల మార్కును దాటుతుందని ఏ పోల్ ఊహించలేదు. కేవలం యాక్సిస్ మై ఇండియా పోల్ మాత్రమే 53 సీట్లను అంచనా వేసి 50కి మించి ఉంటుందని తెలిపింది.

## చాట్ జీపీటీ మొగుడు
# డీప్ సీక్

**అమెరికాను షేక్ చేస్తున్న చైనా ఏఐ డీప్ సీక్**




**మహా స్పెషల్:**

చాట్ జీపీటీ.. ఏఐ వరల్డ్‌లో ఇదే పెద్ద సెన్సేషన్. ఆ తర్వాత చాలా ఏఐ చాటా బాట్స్ వచ్చాయ్. కానీ.. ఇప్పుడు చాట్ జీపీటీనే తలదన్నేలా వచ్చింది డీప్ సీక్. ఈ చైనా ఏఐ మోడల్ దెబ్బకి.. అమెరికా టెక్ సంస్థలన్నీ వణికిపోతున్నాయి. ఇప్పుడున్న చాట్ జీపీటీ, గూగుల్ జెమినై, క్లాడ్ఏఐతో పోలిస్తే.. ఈ చైనీస్ టూల్ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందనే మాట వినిపిస్తోంది. చాట్ జిపిటికి మొగుడి లాంటి యాప్ అంటూ నెటిజన్లు చెప్పేస్లున్నారు. పైగా.. వాటి కంటే కొన్ని వందల కోట్ల తక్కువ ఖర్చుతో తయారైంది. ఇదే.. ఇప్పుడు సిలికాన్ వ్యాలీలోని టెక్ దిగ్గజాలకు టెన్షన్ పుట్టిస్తోంది. ఏఐ రంగంలో అమెరికా ఆధిపత్యానికి చైనా గండికొట్టడం ఖాయమనే వాదన కూడా వినిపిస్తోంది. ఇప్పటికే.. అమెరికాలో యాపిల్ స్టోర్ నుంచి అత్యధికంగా డౌన్‌లోడ్ అయిన ఫ్రీ యాప్‌గా డీప్‌సీక్ రికార్డ్ సృష్టించింది. అలాంటి ఏఐ టూల్.. ఇండియా విషయంలో మాత్రం వివాదాస్పదంగా మారింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్.. తమ భూభాగమని ఇప్పటికే కొన్నిసార్లు చైనా క్లెయిమ్ చేసింది. అది.. సౌత్ టిబెట్‌లో అంతర్భాగమని డ్రాగన్ కంట్రీ వాదిస్తోంది. ఇప్పుడు.. అదే అరుణాచల్ గురించి వేసిన ప్రశ్నకు చైనీస్ చాట్‌బాట్ డీప్‌సీక్ నిరాకరించింది. దీనికి సంబంధించిన పోస్టులు.. సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయ్. అయితే.. వరల్డ్ వైడ్‌గా ఉన్న డీప్ సీక్ యూజర్లు ఏ ప్రశ్న అడిగానా ఈ చాట్ బాట్ వెంటనే రిప్లయ్ ఇచ్చేస్తోంది.



# పరగడుపున పెరుగు, పాలు తీసుకుంటే?

ఉదయం నిద్ర లేవాగానే చాలామంది టీ, కాఫీ, పాలు తాగుతారు. మరికొందరు ఖాళీ కడుపుతో పాలు, పెరుగు తీసుకుంటారు. దీనివల్ల ఉబ్బరం, ఆమ్లత్వం, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే పాల ఉత్పత్తులలో సహజ లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో ఆమ్లాన్ని సృష్టిస్తుంది. దీని కారణంగా గ్యాస్ సమస్య ఉంటుంది. కొన్నిసార్లు పెరుగులో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే కొంతమంది ఖాళీ కడుపుతో పాలు తాగడం ద్వారా తేలికపాటి ఆమ్లత్వం నుంచి ఉపశమనం పొందవచ్చు. సాధారణంగా అల్పాహారంలో పెరుగు తినడం మంచిదని భావిస్తారు. ముఖ్యంగా అసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఉన్నవారు.. ఖాళీ కడుపుతో పెరుగు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి నేరుగా మీ పెద్ద ప్రేగుకు వెళ్తాయి.

### సమస్యలు...

- పెరుగును ఖాళీ కడుపుతో తింటే కడుపులో ఉండే ఆమ్లం పెరుగులో ఉండే కొన్ని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. దీని కారణంగా దాని ప్రోబయోటిక్ ప్రయోజనాలు తగ్గుతాయి. దీనిని ఎదుర్కోవడానికి, ఓట్స్, పండ్లు వంటి కార్బోహైడ్రేట్లతో పెరుగు కలపడం మంచి ఎంపిక.
- కొంతమందికి ఖాళీ కడుపుతో పెరుగు తింటే అసిడిటీ సమస్య రావచ్చు. కడుపు ఎక్కువగా ఉన్నవారికి, యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారికి వర్తిస్తుంది. పెరుగులోని లాక్టిక్ ఆమ్లం.. ఖాళీ కడుపుతో కలిపితే, అసౌకర్యం, ఉబ్బరం కలుగుతుంది.
- ఉదయం పెరుగు తింటే కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. పెరుగులో ఎముకల ఆరోగ్యం, కండరాల మరమ్మత్తుకు సహాయపడే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.
- పెరుగులో అధిక నీటి శాతం ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో దాని సహజ శీతలీకరణ లక్షణాలు శరీర వేడిని తగ్గించి, నిర్జలీకరణాన్ని నివారిస్తాయి.
- ఖాళీ కడుపుతో పెరుగు తింటే అందులో ఉండే లాక్టిక్ యాసిడ్ కడుపులోని ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది శరీరానికి చాలా మంచిది ఎందుకంటే అందులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది.

## మినీ మేడారం జాతరకు వేళాయే
### వేడుకలకు అంకురార్పణ



**మహా:** సమ్మక్క సారక్క జాతర.. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర నిర్వహించడం ఆనవాయితీ. కానీ ఇపుడు మినీ జాతర కూడా భక్తుల తాకిడి పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలోనే మినీ జాతర కూడా ప్రాశస్త్యంలోకి వచ్చింది.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో సమ్మక్క, సారక్క మినీ మేడారం జాతర నిర్వహించడానికి ఆదివాసి పూజారులు ముహూర్తం ఫిక్స్ చేశారు.. అయితే ఈ జాతర నిర్వహణకు వారం రోజుల ముందు ఆదివాసీల ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. బుధవారం మేడారంతో పాటు, అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఊరుకట్టు నిర్వహించారు.. ఆలయాలు శుద్ధిచేసి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజలు నిర్వహించడం ఒక సాంప్రదాయ వేడుక. మినీ జాతరకు సరిగ్గా వారం రోజుల ముందు నిర్మించిన ఈ పూజ కార్యక్రమాల సందర్భంగా ఆదివాసీ పూజారులు మేడారం గ్రామంలోని సమ్మక్క ఆలయంలో పూజ నిర్వహించారు.. ఆలయం శుద్ధి చేసిన అనంతరం ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. అదే సమయంలో కన్నేపల్లిలోని సారలమ్మ ఆలయంలో, కొండాయిలోని గోవిందరాజు, ఆలయంలో పూనుగొండ్లని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా బయ్యక్కపేటలో సమ్మక్క పూజారులు గుడిమెలికి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజ నిర్వహించారు.. మరో వైపు నాయకపోడు పూజారులు ఘట్టమగుట్ట వద్ద ఎదురుపిల్ల వేడుక నిర్వహించారు.. అదే సమయంలో పొలిమేర దేవతలకు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు అంకురార్పణ చేశారు. కాగా.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో జరిగే మినీ మేడారం జాతర కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.. దీంతోపాటు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.

### రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

ANN తెలుగు

మహా పత్రిక

05

గురువారం, హైదరాబాద్ | 06-02-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

## ప్రజాపాలనా సౌలభ్యం కోసమే
# కొత్త మండలాల ఏర్పాటు -కలెక్టర్

**భోరజ్ సాత్నాల మండలాలలో కార్యాలయాల ప్రారంభం**



**ఆదిలాబాద్ మహా :** ప్రజాపాలనా సౌలభ్యం కోసమే కొత్త మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. ఇటీవల కొత్తగా ఏర్పాటైన భోరజ్ ,సాత్నాల మండలాలలోని ఎమ్మార్వో ,ఎంపీడీవో కార్యాలయాలను బుధవారం ఆయన అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలోవత్, ఆర్డీఓ వినోద్ కుమార్, జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి లతో కలిసి పూజలుచేసి ప్రారంభించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలను అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదర్శ మండలాలుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలను అందించేందుకు అవసరమైన కార్యాలయాలు ఏర్పాటు జరుగుతుందన్నారు.

# సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయండి

■ వింగ్ అధికారులతో బల్దియా కమిషనర్ సమావేశం



**వరంగల్, మహా:** సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బడ్జెట్ రూపకల్పన పై బుధవారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని బడ్జెట్ రూపకల్పనలో పాటించాల్సిన విధి విధానాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బడ్జెట్ రూపకల్పనలో భాగంగా 18 జనవరి రోజున సమాచారం అందజేత పై సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేసి బడ్జెట్ రూపకల్పనకు సహకరించాలని, 202425 బడ్జెట్ సమాచారాన్ని దృష్టిలో కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా 202526 ముందస్తు అంచనాలతో (రివైజ్డ్) ఆదాయ వ్యయ అంచనాల తో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు అన్ని విభాగాల నుండి బడ్జెట్ సంబంధిత సమాచార సేకరణ చేసి సమన్వయం తో బడ్జెట్ ప్రతిని రూపొందించాలని మొత్తం బడ్జెట్ లో 10% గ్రీన్ బడ్జెట్ కు కేటాయింపులు చేయాలని మున్సిపల్ చట్టం2019 లో పొందుపరచడం జరిగిందని అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉండాలని ప్రీ బడ్జెట్ సమావేశం ఏర్పాటు కు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్ కు లేఖ రాయాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున బడ్జెట్ సమావేశం నిర్వహణ కు ఎన్నికల కమిషనర్ (ఈ సి ఐ) అనుమతి కోసం లేఖ రాయాలని బడ్జెట్ లో ప్రభుత్వ పథకాల నమోదుకు జీ హెచ్ ఎం సి వంటి గ్రేటర్ కార్పొరేషన్ లలో ఎలాంటి విధానాలు పాటించి బడ్జెట్ లో పొందుపరుస్తున్నారో అవగాహన ఏర్పరచుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్, హెచ్ వో లు రమేష్, లక్ష్మారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ లు, సుపరిండెంట్ లు, తదితరులు, పాల్గొన్నారు.

## ఈ- సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



**వరంగల్, మహా:** బల్దియా పరిధి కాశీబుగ్గ సర్కిల్ కు చెందిన పోచమ్మ మైదాన్ లో గల సి ఎస్ సి సెంటర్ (సర్కిల్ 7) ఈసేవా కేంద్రం ను బుధవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రోజువారీ వసూళ్ల తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న పన్ను వసూళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బందికి తగు సూచనలు చేస్తూ రోజువారీ ట్రెజరీ సమర్పించిన కలెక్షన్ షీట్ నిర్వహణ తో పాటు సి ఎస్ సి సెంటర్ నెలవారీ కలెక్షన్ (వసూళ్ల) రికార్డు నిర్వహించాలని సమీపంలో గల సి ఎస్ సి కేంద్రాల్లో ఆస్తిపన్ను చెల్లించేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని, పన్నులు చెల్లించు కేంద్రాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పన్నులు సకాలం లో చెల్లించేలా కోరాలని వార్డు అధికారులు బిల్ కలెక్టర్ పన్నుల వసూళ్ల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని రంగంలోకి దిగాలని పెద్ద మొత్తం లో బకాయి లు ఉన్న సంస్థలను లక్ష్యం చేసుకొని వసూళ్లు చేయాలని పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని మార్చ్ 31 తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రతి వార్డు అధికారి బిల్ కలెక్టర్ రోజువారీ లక్ష్యాలను సాధించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలి



**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, మహా:** నులి పురుగుల నిర్మూలనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లోని విసి సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్కోఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1810 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో ఒక సంవత్సరం పిల్లలు మొదలుకొని 19 సంవత్సరాల లోపు ఉన్న 1,81,807 పిల్లలందరికీ ఈ నెల 10వ తేదీన తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలు ఇవ్వాలన్నారు.అందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 10వ తేదీ మాత్రలు వేయని వారికి తిరిగి ఫిబ్రవరి 17న వేయాలని ఆదేశించారు. ఈ నెల 10న అనారోగ్యంతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని ఈ నెల 17తేదీన వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మాత్రలు వేయడం వల్ల పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం సమస్య ఉపశమనం కలిగి పిల్లల్లో చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ఈ విషయంపై విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు గ్రామాల్లో టాం టాం వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణలోనే పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండల స్థాయిలో ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు , స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో అవగాహన కల్పించి జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ క్రైమ్ వింగ్ పోలీస్ అలీ

### పలు రాష్ట్రాల నుండి ప్రశంసా పత్రాలతో అలీకి ప్రత్యేక గుర్తింపు..అభినందనలతో ముంచెత్తిన సీపి



**వరంగల్, మహా:** ఒక తెలంగాణలో కాదు ఇతర రాష్ట్రాల పోలీసులకు సుపరిచితుడు మీర్ మహ్మద్ అలీ.. చోరీలకు పాల్పడే నిందితులను ఆచూకీ తెలిపి వారిని పట్టుకోవడంలో సిద్ధహస్తుడు. ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను పట్టుకోవడానికి సహకరిస్తున్న క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ మీర్ మహ్మద్ అలీ కి తిరువనంతపురం , కొచ్చి,వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు పంపిం చారు. వీటిని కమిషనరేట్లో సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం అలీకి అందిజేసి అభినందనలతో ముంచెత్తారు. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్లో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్లో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ గ్రూప్లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబం ధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు. ఇందులో భాగంగా ఇటీవల కొచ్చి ప్రాంతంలో దృష్టి మరల్చి బంగారం షాపుల్లో చోరీలకు మహారాష్ట్ర కు మహిళా ముఠా గా గుర్తించి కొచ్చి పోలీసులకు అలీ సమాచారం ఇవ్వగా, తిరువనంతపురం, వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. . అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్కు తరలించారు.దీనితో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్, కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తోపాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపించారు. అంతేకాకుండా అలీని మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి ప్రత్యేకంగా అభినందించారు.

## జంతువులకు ప్రాణహాని కలిగిస్తే
# కఠిన చర్యలు



**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

ములుగు, మహా : విద్యుత్ తీగలు అమర్చి జంతువులు, మనుషులకు ప్రాణహాని కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ హెచ్చరించారు. పంటల రక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న కరెంటు తీగలతో మనుషుల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఈమేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పంటలను కాపాడుకునేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, పరిష్కారం చూసుకోవాలే తప్ప అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చకూడదన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కరెంటు తీగలను పంట పొలాల చుట్టూ ఏర్పాటు చేస్తే సెక్షన్ 105 బిఎన్ఎస్ కింద 10ఏళ్లు, ఎలక్ట్రిసిటీ యాక్ట్ 135 కింద 3ఏళ్లు, వైల్డ్ లైఫ్ ప్రొడక్షన్ యాక్ట్ ప్రకారం 3ఏళ్ల జైలు శిక్ష విధించబడుతుందన్నారు. రైతులు, ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ ఎన్.రవీందర్, సీఐ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కులగణనలో బీసీలకు
# తీవ్ర అన్యాయం

■ నేషనల్ ఫోరమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ జీవన్ చంద్ర

**ములుగు, మహా :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కులగణనలో బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని నేషనల్ ఫోరమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక విశ్లేషకుడు ఆచార్య సకినాల జీవన్ చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పూర్తిగా అసమగ్రంగా ఉందని, బీసీల వాస్తవ జనాభాను తక్కువగా చూపేవిధంగా రూపొందించబడిందని ఆరోపించారు. బీసీ వర్గాలను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బలహీనంగా చూపించేలా ఈ గణన రూపొందించబడిందని విమర్శించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి కులగణన పునఃసమీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలును ప్రభావితం చేయగలదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న బీసీ జనాభాకి, గణన చేసిన జనాభాకు చాలా వ్యత్యాసం ఉందని, నిపుణుల ఆధ్వర్యంలో మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ వర్గాలకు అన్యాయం జరిగితే మేము న్యాయపోరాటం చేస్తామని, రాజకీయ, సామాజిక వర్గాలతో కలిసి ఉద్యమిస్తామన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన
# భోజనం అందించాలి



**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, మహా:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని, ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని , 300 విద్యార్థులుండగా భోజనం బాగలేనందున సుమారు 70 మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బియ్యంలో పురుగులను గుర్తించి ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ , వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిల్లలకు శుభ్రమైన, రుచికరమైన ఆహారం అందించడమే కాకుండా ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.

# నగరానికి కొత్త వెలుగులు

## విద్యుద్దీకరణకు రూ.1.35 కోట్లు మంజూరు



**వరంగల్, మహా:** వరంగల్, హనుమకొండ జంట నగరాలకు కొత్త వెలుగులు రాబోతున్నాయి. వరంగల్ హనుమకొండ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, కూడళ్ల సుందరీకరణకు వరంగల్ మహా నగరపాలక సంస్థ శ్రీకారం చుట్టింది. ఇప్పటికే 11 జంక్షన్లను అందంగా ముస్తాబు చేశారు. తాజాగా వరంగల్ ప్రాంతంలోని బట్టల బజారు రోడ్డు ఓవర్ బ్రిడ్జి. ఆర్వోబీ నుండి ఎంజీఎం కూడలి వరకు, ఉర్సు గుట్ట శ్రీరంగనా యక గోదాదేవి దేవాలయం వద్ద ఆధునిక విద్యుద్దీపాలు (లైటింగ్) ఏర్పాటు చేసేందుకు గాను 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1.35 కోట్ల నిధులు మంజూరు చేశారు. టెండర్లు పిలిచి త్వరలో పనులు ప్రారంభిస్తామని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త ప్రతిపాదనలు ఇలా.. వరంగల్ బట్టల బజారు ఆర్వోబీ సెంటర్ నుంచి పాపయ్యపేట చమన్, మట్టెవాడ పోలీసు స్టేషన్, జెమిని టాకీస్ కూడలి మీదుగా ఎంజీఎం కూడలి వరకు రూ.1.25 కోట్లతో లైటింగ్, నడకదారులు (ఫుట్పాత్), గ్రీనరీ పనులు చేపట్టనున్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించేసి.. కొత్తగా నడకదారులు అభివృద్ధి చేయనున్నారు. వరంగల్ శ్రీగోవిందరాజుల గుట్ట పైన ఏర్పాటు చేసినట్లు.. పాతబస్తీలోని ఉర్సుగుట్ట శ్రీరంగనాయక గోదాదేవి దేవాలయం చుట్టూ ఆధునిక విద్యుద్దీకరణ పనులకు రూ.15 లక్షలు కేటాయించారు.

# మాదిగల సంబరాలు

**సీయం రేవంత్ ఫ్లెక్సీకి పాలాభిషేకం**

**ఆదిలాబాద్ మహా :** వర్గీకరణ కోసం జరుగుతున్న ముప్పై ఏండ్ల పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ నివేదికకు సానుకూలంగా స్పందించి కేటగిరీలుగా విభజించగం హర్షణీయమని మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందాల రాజన్న అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు సంబంధించి 1, 2, 3 కేటాగిరిలను విభజించడాన్ని స్వాగతిస్తూ బుధవారం పట్టణంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌక్ లో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంగకృష్ణమాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందాల రాజన్న మాట్లాడుతూ... 30 ఏండ్లుగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించారన్నారు. అసెంబ్లీ లో వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడంతో ఆనందం వ్యక్తం చేసారు.ఇందులో మాదిగలకు 9, మాలలకు 5 శాతం ఇచ్చారన్నారు. కానీ 18 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి కేటగిరిలను ఏర్పాటు చేసిన సీఎం రేవంతో పాటు మంత్రులకు మాదిగల తరపున ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బిక్కి గంగాధర్, అశోక్, సంజయ్, గాలినెల్లి నాగన్న, మల్యాల మనోజ్, నర్కరాందాస్, దయాకర్, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్తిలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

■ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్..గవర్నర్ దత్తత గ్రామంపై స్పెషల్ ఫోకస్



ములుగు, మహా : గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ దివాకర, గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్, అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79బీపీఎల్ గృహాలు ఉన్నాయని, 370మంది జనాభా జీవనోపాధి మెరుగుపరిచేందుకు గాను వ్యయసాయం చేసుకొనుటకు 10ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి

■ హార్టికల్చర్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

■ బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా:** గ్రేటర్ వరంగల్ నగరంలోని పార్కులలో పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్, ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ఉన్న వివిధ పార్కులలో దెబ్బతిన్న జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులకు మరమ్మత్తులు, దెబ్బతిన్న లైటింగ్ ఏర్పాటు, నీటి సరఫరా పునరుద్ధరణ, నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో వాటి పురోగతి పై కమిషనర్ సమీక్షా నిర్వహించారు.

పార్క్ లలో లైటింగ్ పనుల పురరుద్దరణ కు సంబంధించి 18 పార్కుల్లో చేపట్టిన లైటింగ్ మరమత్తులు ఈ ఈ ఎస్ ఎల్ లైట్ ల బిగింపు సంబంధిత ఫోటోలు పంపించాలని ఈ ఈ ని ఆదేశించారు. నగర పరిధిలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న మీడియన్ లలో ఉన్న మొక్కలపై దుమ్ము ధూళి పేరుకు పోయి ఉన్నాయని వాటిపై గ్యాంగ్ వర్క్ చేపట్టి నీటిని పిచికారి చేసి తొలగించాలని, రాంపూర్ నుండి కాజీపేట వరకు ఉన్న మీడియన్ లలో ఉన్న గ్యాప్ ఫిల్లింగ్ ప్రక్రియ చేపట్టాలని, పెద్దమ్మ గడ్డ ప్రాంతం లో మోనో కార్ప్ మొక్కల ఎదుగుదల సరిగా లేదని అందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ దఫా నర్సరీ లో సుమారు 10 లక్షల మొక్కలను పెంచాలని అంచనా ఉందని కమిషనర్ సూచించగా అందుకు అనువుగా చర్యలు చేపట్టినట్లు హెచ్ ఓ లు వివరించారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఈ ఈ మహేందర్ డి ఈ లు రవి కిరణ్ రంగారావు హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి అశ్విని ప్రవళిక అనూహ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుచేసి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాం



**ఇబ్రహీంపట్నం, మహా:** సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. బుధవారం చలో సచివాలయం కార్యక్రమ పిలుపులో భాగంగా, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు రాయపోల్ గ్రామ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి, తులేకలాన్ గ్రామ మాజీ సర్పంచ్ చిలకల యాదగిరిని ముందస్తుగా అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నిధులు లేకపోవడంతో, అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి, ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. బిల్లులు పెట్టిన గత రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని వాపోయారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించే విషయంలో జాప్యం సరికాదని అన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించి మా బాధలు తీర్చాలని కోరారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



**వరంగల్, మహా:** వరంగల్ నగరం ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం జంక్షన్ వద్ద గొర్రెకుంట నుండి కొత్తపేట వైపు వెళ్ళు లారీ ముస్త్యాలపల్లి నుండి కాశీబుగ్గ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ని ఢీకొట్టగా మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన సిద్దోజు సదానందం , వయసు 55 సం. ను అతి వేగంగా అజాగ్రత్తగా ఢీకొట్టగా తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు అని మృతుడి భార్య సిద్దోజు రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ. రాఘవేందర్ తెలిపారు.

మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | జిల్లా వార్తలు | DISTRICT NEWS | గురువారం, హైదరాబాద్ | 06-02-2025


### బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు

## అమలు హర్షనీయం

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్
- అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం
- రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీ బిసి దళితుల పక్షపాతి



**ఇబ్రహీంపట్నం, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం హర్షనీయమని సుధాకర్ అన్నారు. బీసీల కుల జన గణన బిల్లు నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ కుల గణన బిల్లు ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఏఐసీసీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, బిసిలకు అన్ని రంగాలలో న్యాయం జరగాలని తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వస్తే, బిసి కులగణన చేపట్టి బిసి కులాలకు సాధికారిత చేకూరుస్తామని చెప్పడం జరిగింది. కనుక రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రములో ఇంటి ఇంటికి వెళ్లి బిసి గణన చేయించడం జరిగిందన్నారు. బిసి గణన చేపట్టి జనాభా దృష్ట్యా వారికీ రిజర్వేషన్లు కల్పించే అంశం పైన ప్రభుత్వం ఒక స్పష్టతకు వచ్చిన నేపథ్యంలో, స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ కులగణన సర్వే నివేదికను ఈనెల 4న అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది. దీనితో పాటుగా ఎస్సి వర్గీకరణ బిల్లును సైతము ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ల అమలు అంశంపై ప్రసంగించిన అయన రాష్ట్రములో ఎన్నడూ లేని విధంగా బిసి కులగణన మరియు ఎస్సి వర్గీకరణ బిల్లులను సభలో ప్రవేశ పెట్టడం సంతోషంగా ఉందన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదన కేంద్రము ఆమోదించిన ఆమోదించకపోయినా బిసిల పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితోనే ఉందని బిసిల పట్ల తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అవసరమైతే పార్టీ పరంగా స్థానిక ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనడం, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ప్రభుత్వానికి బిసిల పట్ల ప్రేమ మరియు బిసిల సాధికారిత అభ్యున్నతిని తెలియచేస్తుందనడములో సంతోషం వ్యక్తపరుస్తున్నానని అన్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానంలో దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కోరిందే తప్ప, రిజర్వేషన్లు 50 శాతానికి మించి పెంచుకునేలా చట్టం చేయాలనీ మాత్రము కోరలేదు. కావున ఇంతటి గొప్ప బిల్లును ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేది పోయి, కొందరు ప్రతిపక్ష రాజకీయపార్టీలు కావాలనే ప్రభుత్వం పైన తప్పుడు మాటలతో, రాష్ట్ర ప్రభుత్వం బిసిల లెక్కలలో సర్వేలలో తప్పుడు లెక్కలు చూపించారని దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి బిసిల, దళితుల పక్షపాత ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీకి ఒక దళితుడిని జాతీయ అధ్యక్షుడిని చేసిందని తెలియజేశారు. మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ఒక బిసి బిడ్డని అధ్యక్షునిగా చేసిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల వెనుక బడిన అణగారిన కులాల అభ్యున్నతికి పాటు బడే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. బిసి కులగణన ఈరోజు దేశానికే ప్రామాణికమని చెప్పవచ్చు, కాబట్టి మన బిసి కులాల ప్రజలందరూ దీన్ని స్వాగతించి ప్రభుత్వానికి మద్దతు తెలుపుదామని కోరారు.

# ఢిల్లీకి కేటీఆర్

- బైపోల్ తెప్పించేందుకు కారు వ్యూహాలు
- 90 రోజుల్లో నిర్ణయం తీసుకునేలా చేసేందుకు ఎత్తుగడలు
- న్యాయనిపుణులతో నిరంతర సంప్రదింపులు
- స్పీకర్ కోర్టులోనే బంతి
- మానసికంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఒత్తిడి



**హైదరాబాద్, మహా:** గులాబీ పార్టీ నుంచి పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కొంతమంది బహిరంగంగా పార్టీ మారినట్లు ప్రకటించారు, మరి కొంతమంది మేము ఇంకా బీఆర్ఎస్‌లో ఉన్నామంటూ కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నారు. ఈ పార్టీ ఫిరాయింపులపై ఏడాది క్రితమే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది భారత రాష్ట్ర సమితి. హైకోర్టు ఎంతకీ తేల్చకపోవడంతో సుప్రీం కోర్టు తలుపు తట్టింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వేసిన పిటీషన్‌లో సుప్రీంకోర్టు స్పీకర్‌ను త్వరగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయినప్పటికీ స్పీకర్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడంతో అదే పిటీషన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ ఇంప్లీడ్ అయ్యారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకిస్తూ 90 రోజుల్లోగా పార్టీ ఫిరాయింపులపై ఏదో ఒక చర్య తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ఈ నెల 10న సుప్రీంకోర్టులో విచారణ ఉండబోతుంది. ఆలోపే స్పీకర్ కార్యాలయం నిన్న హడావుడిగా పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. ఇక పదవ తేదీన సుప్రీంకోర్టు టైం లైన్ కనుక విధిస్తే పార్టీ ఫిరాయింపులపై తొందర్లోనే ముందడుగు పడొచ్చని బిఆర్ఎస్ వర్గాలు ఆశిస్తున్నాయి. గురువారం దీనికోసమే కేటీఆర్ ఢిల్లీకి వెళ్తున్నారు . పార్టీ ఫిరాయింపుల కేసును చాలా సీరియస్‌గా తీసుకున్న కేసిఆర్, కేటీఆర్‌తో పాటు మరికొంతమంది న్యాయనిపుణులను కూడా ఢిల్లీకి పంపిస్తున్నారు. ఢిల్లీలో న్యాయవాదులతో చర్చించి.. అవసరమైతే రెండు మూడు రోజులు అక్కడే ఉండి కేసును ఫాలోఅప్ చేసుకోనున్నారు. ఖచ్చితంగా ఈ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని బిఆర్ఎస్ పార్టీ పదే పదే చెబుతూ వస్తుంది. ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ మారిన ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో సమావేశాలు పెట్టిమరీ కేటీఆర్ చెప్పుకొస్తున్నారు. ఎప్పుడైతే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సీరియస్ యాక్షన్ ఉండాలని పార్టీ గట్టిగా పోరాడుతుందో అప్పటినుంచి పార్టీ ఫిరాయింపులు కూడా తగ్గిపోయాయి. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కూడా ఒత్తిడి పెరిగింది. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే వచ్చే జనరల్ ఎలక్షన్స్ కి ఇది ప్రీ ఫైనల్‌గా ఉంటుందని గులాబీ దళపతి ఆలోచిస్తున్నారు. అయితే ఉప ఎన్నిక ఫైనల్‌గా స్పీకర్ నిర్ణయాన్ని బట్టే ఉంటుందన్న అంచనా రాజకీయవర్గాల్లో ఉంది.



## 12వ తేదీ వరకు హరీష్ రావును అరెస్ట్ చేయొద్దు

### తదుపరి విచారణను 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు

**మహా :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ నెల 12వ తేదీ వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని హైకోర్టు పేర్కొంది. హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు బుధవారం మరోసారి పొడిగించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయాలంటూ హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

# రైతుభరోసా టకీ టకీ

- ఒక ఎకరం వరకు, సాగులో ఉన్న భూములకు రైతుభరోసా నిధులు జమ
- సీఎం రేవంత్ ఆదేశాలతో 17.03 లక్షల రైతుల అకౌంట్లలో జమయిన నిధులు
- మాట నిలుపుకున్న సీఎం - మంత్రి తుమ్మల



**హైదరాబాద్, మహా :** రైతులకిచ్చిన మాట ప్రకారం రేవంత్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను నిర్ణీత కాల వ్యవధిలో చెల్లించేందుకు సర్కార్ సన్నద్ధమైంది. ఒకెరకం వరకు సాగుభూమి ఉన్న రైతులందరికీ బుధవారం టకీటకీ మంటూ రైతు భరోసా నిధులు జమయ్యాయి. ప్రారంభోత్సవం నాడు విడుదల చేసిన నిధులతో కలుపుకొని ఈ రోజు వరకు మొత్తం1126.54 కోట్లు రైతుభరోసా నిధులు జమయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రైతుబంధుకు 7625 కోట్లు, రుణమాఫీకి 20,616.89 కోట్లు, రైతు భీమాకు 3000 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా రూ. 14,893 కోట్లతో 20,11,954 మెట్రిక్ టన్నుల పత్తిని మద్దతుధరకు సేకరణ చేసిందని మంత్రి వివరించారు. రూ. 406.24 కోట్లతో సోయాబీన్, పెసళ్లు, కందులు పంటలను మార్క్ ఫెడ్ ద్వారా రైతుల వద్దనుండి మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ వానాకాలం రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తులు వచ్చాయన్నారు.



## టెట్ అర్హతతో రైల్వేలో టీచర్ ఉద్యోగాలు!

**మహా :** టెట్ అర్హతతో రైల్వేలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రైల్వే శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆర్ఆర్‌బీ మినిస్టీరియల్, ఐసోలేటెడ్ కేటగిరీ పోస్టులకు దరఖాస్తు గడువు రేపటితో ముగుస్తుండటంతో తాజాగా కీలక ప్రకటన జారీ చేసింది. ఈ క్రమంలో రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (ఆర్ఆర్ బీ) దరఖాస్తు గడువు పెంచుతూ తాజా ప్రకటన జారీ చేసింది మేరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 16, 2025వ తేదీ వరకు పొడిగించింది. దీంతో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పించింది. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఆర్‌బీ అభ్యర్థులకు సూచించింది. ఈ నోటిఫికే షన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యు యేట్ టీచర్లు, సైంటిఫిక్ సూపర్‌వైజర్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, చీఫ్ లా అసిస్టెంట్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, లైబ్రేరియన్, ప్రైమరీ రైల్వే టీచర్, అసిస్టెంట్ టీచర్ తదితర పోస్టులు మొత్తం 1036 వరకు భర్తీ చేయనున్నారు.

**అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీ రాత్రి 11.59 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలి.**

### పోస్టుల వివరాలు

పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల సంఖ్య : 187
సైంటిఫిక్ సూపర్‌వైజర్ పోస్టుల సంఖ్య: 03
ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు పోస్టుల సంఖ్య: 338
చీఫ్ లా అసిస్టెంట్ పోస్టుల సంఖ్య: 54
పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల సంఖ్య: 20
ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల సంఖ్య: 18
సైంటిఫిక్ అసిస్టెంట్ / ట్రైనింగ్ పోస్టుల సంఖ్య: 02
జూనియర్ ట్రాన్స్‌లేటర్ పోస్టుల సంఖ్య: 130
సీనియర్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 03
స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 59
మ్యూజిక్ టీచర్ పోస్టుల సంఖ్య: 10
ప్రైమరీ రైల్వే టీచర్ పోస్టుల సంఖ్య: 03
లైబ్రేరియన్ పోస్టుల సంఖ్య: 188
అసిస్టెంట్ టీచర్ పోస్టుల సంఖ్య: 02

## దేశ ప్రజలకు నచ్చిన మోదీ సర్కార్ వికసిత్ భారత్

- బిజెపి ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం
- మధ్యతరగతి ప్రజలకు ఆదాయ పన్ను మినహాయింపు
- ఆదిభట్లలో మోడీకి నిర్మల సీతారామన్ కు పాలాభిషేకం



**ఇబ్రహీంపట్నం, మహా:** భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బొంగులూరు చౌరస్తాలో పాలాభిషేకం చేయడం జరిగింది. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, నిట్టు శ్రీశైలం మాట్లాడుతూ... మోదీ పాలనలోనే ఆదాయపు పన్ను పై అత్యంత అధిక మినహాయింపు పరిమితులు ఇవ్వబడ్డాయి.. మొదటి నుండి మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోదీ అని కొనియాడారు. మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల నెరవేరిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 26తో మధ్య తరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించింది. 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ కి ప్రజలందరి తరపున హార్దిక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్, బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి శ్రీరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ యలిగపల్లి నారాయణ యాదవ్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడుదల అశోక్ గౌడ్, జిల్లా నాయకులు మనోహర్ లాల్ , మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్స్ అఫ్ ఇండియా మేడిపల్లి మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా కూరెళ్ల ఉపేందర్..ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్



**మేడిపల్లి, మహా:** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మేడిపల్లి మండల అడహాక్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో మేడిపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మేడిపల్లి మండల అధ్యక్షుడిగా కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్, కోశాధికారిగ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, సురేష్ చౌదరి, సంయుక్త కార్యదర్శిగా నందీశ్వర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకన్న ఎన్నికయ్యారు. శంకరాచారి, ప్రవీణ్, నరేందర్, కిరణ్ నాయక్, ఎంఎస్ జార్జ్, ప్రకాష్, రత్నకుమార్, దీపక్, కృష్ణ, ఎల్లేష్ తదితరులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు.

# గిరిజన ఎమ్మెల్యేల భేటీ

### ప్రభుత్వం ముందు కీలక డిమాండ్లు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ గిరిజన ఎమ్మెల్యేలు కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో మంత్రి సీతక్క, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీ సామాజికవర్గ ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మురళీ నాయక్, రామ్ దాస్ నాయక్, వెడ్మ బొజ్జు, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, బీఆర్ఎస్ తరపున కోవాలక్ష్మి, అనిల్ జాదవ్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఇవీ నిర్ణయాలు

మూడు ఎస్టీ కార్పొరేషన్లను బలోపేతం చేయాలి
ఐటీడీఏ పరిధిలో ఉన్న 29 ప్రభుత్వ శాఖలను పటిష్ట పరచాలి
హైదరాబాదులో 2 పోస్ట్ మెట్రిక్ గిరిజన హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి
ఎస్టీ విద్యార్థుల కోసం అదనంగా 250 ఓవర్సీస్ స్కాలర్షిప్‌లు మంజూరు చేయాలి
సేవాలాల్ జయంతి ఉత్సవాల కోసం జిల్లాలకు ప్రత్యేక అధికారులను కేటాయించాలి
ST అసెంబ్లీ నియోజకవర్గాల్లో గిరిజన సంక్షేమ భవనాలు నిర్మించాలి
ఐటీడీఏ పరిధిలో 15 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి
గిరిజన ప్రాంతాల్లో యూత్ ట్రైనింగ్ సెంటర్‌ల బలోపేతం కోసం చర్యలు
మైదాన ప్రాంతాల కోసం కొత్తగా ఐటీడీఏను ఏర్పాటు చేయాలి
ఎస్టీ వసతిగృహాల్లో గీజర్లు, వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలి
అవసరం ఉన్న మండలాల్లో ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలి
ఆశ్రమ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్మీడియట్ విద్యను బోధించాలి
ఇందిరమ్మ గిరి వికాసంను పునరుద్ధరించాలి
ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులను గిరిజనులతోనే భర్తీ చేయాలి
ఏజెన్సీ ఏరియాలో మాతృభాషలో విద్యా బోధన జరిగేలా చర్యలు చేపట్టాలి
ఏజెన్సీ ప్రాంతాల్లో కళాశాలలో రెగ్యులర్ టీచర్లను పని చేయాలి
గిరిజనులకు వంద కోట్ల ట్రైకార్ సబ్సిడీ నిధులను తక్షణం విడుదల చేయాలి

# బతకనీకి వచ్చి మట్టిలో కలిసిర్రు

- సెల్లార్ గుంతలో పుట్టింగ్ పిల్లర్స్ పనులు చేస్తుండగా కూలిన గోడ.
- అక్కడికక్కడ ముగ్గురు మృతి,ఒకరికి తీవ్ర గాయాలు
- మృతులు అంతా ఖమ్మంకు చెందిన ఒకే కుటుంభానికి చెందిన వారు
- ప్రమాదానికి ఒనర్స్ బిల్డరే కారణం...
- నిబంధనలు ఉల్లంగించి నిర్మాణం చేపట్టినట్లు గుర్తింపు

**ఎల్బీనగర్, మహా:** ఓ అపార్ట్మెంట్ కోసం తీసిన సెల్లార్ గుంతలో పుట్టింగ్ పిల్లర్స్ నిర్మించే క్రమంలో ఆ స్థలం సెల్లార్ గోడ కూలి ఒకే కుటుంభానికి చెందిన ముగ్గురు మృతి చెందగా ఒకరు తీవ్రగాయాలపాలైన ఘటన హైదరాబాద్ ఎల్బీనగర్ లోని చంద్రపురి కాలనీలో బుధవారం చేటు చేసుకుంది.బాదిత బంధువులు,ఎల్బీనగర్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం మల్లుపల్లికు చెందిన అలకుంట్ల వీరయ్య(50) భార్య రాధామ్మ ఇతర కుటుంబ సభ్యులు హైదరాబాద్ కు వచ్చి గత ఆరేళ్లుగా పెద్ద అంబర్ పేట్ లో నివాసం ఉంటున్నారు.నగరంలోని ఎల్బీనగర్,వనస్థలిపురం లేబర్ అడ్డాల వద్ద ఉంటూ వివిధ ప్రాంతాలలో జరిగే భవన నిర్మాణ పనులకు వెళ్తుంటారు.వీరయ్యకు ఇద్దరు కుమారులు పెద్దకుమారుడు అలకుంట్ల శ్రీనివాస్ కాగాచిన్న కుమారుడు రాము(19)వీరయ్య బావమరిది ముద్దంగుల కృష్ణ అతని కుమారుడు ముద్దంగుల శ్రీనివాస్ అలియాస్ వాసు(17) తో కలిసి ఎల్బీనగర్ విజయవాడ జాతీయ రహదారికి అనుకొని చంద్రపురికాలనీలో నిర్మించే ఓ అపార్ట్మెంట్ నిర్మాణం పనులకు బుధవారం వెళ్లారు.భవనం నిర్మించే బిల్డర్ గత కొన్ని రోజులు జేసీపీతో డబల్ సెల్లార్ నిర్మాణ పనులు చేపట్టారు.అక్కడ సెల్లార్ పనులు పూర్తి కావడంతో గత మూడు రోజులుగా సెల్లార్ లో అడుగులో(పుట్టింగ్) పిల్లర్ నిర్మాణ పనులు మొదలు పెట్టారు. సెల్లార్ అడుగు బాగంలో కొంత మేరకు మట్టి ఊడిపోవడంతో అక్కడ పనిచేసే మేస్త్రీ వీరయ్య, ఆయన కొడుకు రాము,అల్లుడు శ్రీనివాస్, నల్లగొండ జిల్లా చింతపల్లికి చెందిన బిక్షపతిని ఆ బిల్డింగ్ కాంట్రాక్టర్ బుధవారం ఉదయం పనికోసం తీసుకెళ్లాడు. సెల్లార్ లో పనులు మొదలు పెట్టిన కొద్దిసేపటికి పక్కనే ఉన్న అదే స్థలానికి చెందిన ప్రహరీ గోడ (దరి)చెరియ కూలిపోయింది.మట్టి శిథిలాల కింద నలుగురు చిక్కుకున్నారు.ఈ సంఘటనలో బిక్షపతి మట్టిలో ఇరుక్కుపోగా అక్కడే ఉన్న తోటి కూలీలు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఫైర్)సిబ్బంది,పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన బిక్షాపతిని బయటకు తీసి కామినేని ఆస్పత్రికి తరలించారు. మట్టిలో కూరుకుపోయిన ముగ్గురిని ఇటాచ్ సహాయంతో మట్టి శిథిలాల కింద ఉండి పోయిన ముగ్గురిని బయటకు తీశారు.అప్పటికే వీరయ్య, రాము,వాసు తీవ్ర గాయాలతో మృతి చెందారు. మృతి చెందిన వారిని ఉస్మానియా హాస్పిటల్కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ డీసీపీ ప్రవీన్ కుమార్, ఎల్బీనగర్, వనస్థలిపురం ఏసీపీలు కృష్ణయ్య, కాశీరెడ్డి ఇతర పోలీస్ అధికారులు సంఘటన స్థతాన్ని పరిశీలించారు.

# ఐఫోన్‌లో నయా ఫీచర్.. ఇక ఆ సమస్యలకు చెక్..!




ప్రపంచంలో ఎక్కువ మంది ఇష్టపడే ఫోన్ ఏదంటే ఆపిల్ కంపెనీకి చెందిన ఐఫోన్ అని టక్కున సమాధానం వస్తుంది. నిత్యం మార్కెట్ లోకి అనేక స్పెషల్ ఫీచర్లతో ఫోన్లు విడుదలవుతున్నా ఐఫోన్ స్థానం మాత్రం పదిలంగా ఉంటుంది. సామాన్య ప్రజలకు కూడా ఈ కంపెనీ పేరు సుపరిచితమే. ఆపిల్ కంపెనీ నిత్యం కొత్త ఫీచర్లను అప్ డేట్ చేస్తూ యూజర్లకు మెరుగైన సేవలు అందిస్తోంది. దానిలో భాగంగా ఆపిల్ ఇంటిలిజెన్స్ అనే ఏఐ ఫీచర్ ను రూపొందించింది. మన దేశంలోని వినియోగదారులకు ఏప్రిల్ నుంచి కొత్త ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. 2025 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఆపిల్ కంపెనీ ఆర్థిక ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ త్రైమాసిక ఆదాయం 124.3 బిలియన్లకు చేరుకుందని, గతేడాదితో పోల్చితే నాలుగు శాతం ఎక్కువని తెలిపారు. అలాగే ఆపిల్ ఇంటిలిజెన్స్ ను ఏప్రిల్ నెలలో భారతదేశంలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. అక్కడ స్థానికీరించిన ఇంగ్లిషుతో పాటు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ ను మరింత ముందుకు తీసుకువెళ్లే విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిమ్ కుక్ మాట్లాడుతూ ఐఫోన్ ఇన్ స్టాల్ బేస్ ఆల్ టైమ్ హైకి పెరిగిందని తెలిపారు. డిసెంబర్ త్రైమాసికంలో యూఎస్ఏ, చైనా, ఇండియా, యూకే, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ లలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో గొప్ప ఫలితాలను సాధించామని, ముఖ్యంగా ఇండియాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ త్రైమాసికంలో అక్కడ ఐఫోన్ అత్యధికంగా అమ్ముడైన మోడల్ గా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాలో నాలుగు కొత్త దుకాణాలను ప్రారంభిస్తామన్నారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్, మూడో అతి పెద్ద పీసీ, టాబ్లెట్ల మార్కెట్ గా ఇండియా పేరు గాంచిందన్నారు. ఆపిల్ కంపెనీ కొత్త సీఎఫ్ వో కెవాన్ ఫరేఖ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ తమ ఫోన్లకు బలమైన డిమాండ్ ఉందన్నారు. దీని కారణంగానే తమ వాటాదారులకు 30 బిలియన్ డాలర్లకు పైగా తిరిగి ఇవ్వడానికి అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ పనిచేయాలంటే తాజాగా విడుదల చేసిన ఐవోఎస్ 18.2, ఐప్యాడ్ ఓఎస్ 18.2, మ్యాక్ఓఎస్ సెక్యూరియా 15.2 తదితర ఫీచర్లు ఉండాలి. లేకపోతే అప్ డేట్ చేసుకోవాలి. ఈ ఏఐ ఫీచర్ కు ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ సపోర్టు చేస్తాయి. అలాగే ఐప్యాడ్ లకు సంబంధించి ఏ17 చిప్, ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లతో పనిచేస్తుంది. మ్యాక్స్ ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లలో అందుబాటులో ఉంటుంది.

## ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు చేరిన బంగారం ధర

బంగారం భగభగలు మామూలుగా లేవు. తగ్గేదే లే అన్నట్లుగా పసిడి దూసుకుపోతుంది. ఈ ఏడాదిలో ప్రథమార్థంలోనే లక్ష మార్క్ టచ్ అయ్యే పరిస్థితి కనిపిస్తుంది. పసిడి ఇదే జోరు కొనసాగిస్తే మధ్యతరగతివారు బంగారం కొనడం కష్టమే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా చైనా అమెరికాపై సుంకాలతో ప్రతీకారం తీర్చుకున్న తరువాత, పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్‌లో తమ ఇన్వెస్ట్‌మెంట్స్ వెనక్కి తీసుకుని బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. పగ్గాలే లేనట్టుగా పరుగులు పెడుతోంది..బంగారం ధర. అంతర్జాతీయంగా ట్రంఫ్ ఎఫెక్ట్.. దేశీయంగా రూపీ పతనంతో కొత్త రికార్డులను తాకుతోంది..గోల్డ్ రేట్. గోల్డ్ లక్ష రూపాయలకు చేరే రోజు ఎంతో దూరం లేదనిపించే రేంజ్‌లో ఈ స్పీడ్ కనిపిస్తోంది. వాణిజ్య యుద్ధం కారణంగా స్టాక్‌మార్కట్లలో అనిశ్చితి కనిపిస్తోంది. ఇవన్నీ కలిసి బంగారం ధరల స్పీడును పెంచేస్తోంది. తాజాగా ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు చేరింది బంగారం ధర. 10 గ్రాముల బంగారం ధర రూ.87 వేలకు చేరింది. అవును.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.87,000 ట్రేడవుతుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80,560గా ఉంది. ఇక వెండి కూడా తగ్గేదే లే అంటుంది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.98,000గా ఉంది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పాలసీలు మార్చడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లలో గందరగోళం నెలకొంది. స్టాక్‌మార్కెట్‌లో తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఆ మొత్తాన్ని గోల్డ్ కొనుగోళ్ల వైపు మళ్లిస్తున్నారు. ఆర్బీఐతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు విపరీతంగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది కూడా పసిడి రేట్లు పెరగడానికి కారణంగా కనిపిస్తున్నాయి. యుద్ధ భయాలు కూడా గోల్డ్ రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. చాలామంది స్టాక్‌మార్కెట్‌లు అంత సేఫ్ కాదన్న అంచనాతో ఉన్నారు. దీంతో బంగారంపైనే భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫైనల్‌గా పసిడి ధర ఆల్ టైమ్ రికార్డ్ వైపుగా దూసుకెళ్తోంది. అతి త్వరలో లక్ష రూపాయల మార్క్‌ను టచ్ చేయడం ఖాయమన్న అంచనాలు ఉన్నాయి. గోల్డ్ అన్‌స్టాపబుల్ మార్కెట్ స్పీడ్‌కి మధ్య తరగతి ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో బంగారం ధరలు పెరగడం తప్పితే.. తగ్గే అవకాశాలే కనిపించడం లేదు.




## ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఏది బెస్ట్..?
# పాత, కొత్త విధానాల్లో తేడాలివే..!

పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో పన్ను చెల్లింపు దారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వార్షిక ఆదాయాన్ని రూ.12 లక్షల వరకూ పన్ను రహితంగా చేసింది. అలాగే పలు శ్లాబ్ లను పునరుద్ధరించింది. వీటి ద్వారా కొత్త విధానంలో రూ.75 వేల ప్రామాణిక తగ్గింపు లభిస్తుంది. సాధారణ జీతం ఆదాయం ఉన్నవారందరూ ఈ పద్ధతిని ఎంపిక చేసుకుంటారు. అయితే పెట్టుబడులు, పిల్లల విద్యాఖర్చులు, ఎన్పీఎస్ వంటి పొదుపు పథకాలు ఉన్నవారికి పాత విధానమే మంచిదని కొందరు నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కొత్త విధానంలో వాటిపై మినహాయింపులు ఉండవు. నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి




రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 202526 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్ఆర్ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు. బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

### ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం..

ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది. అంతకంటే ఎక్కువ సంపాదించే వారుమాత్రం తమ పెట్టుబడులు, ఇతర తగ్గింపులను లెక్కించుకోవాలి. పాత విధానంలో వచ్చే మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు ఉంటుందో గమనించి, దాని ప్రకారం పన్ను చెల్లించాలి.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





### స్వీడన్‌లో కాల్పులు
#### 10 మంది మృతి

**ఒరెబ్రో:** ప్రశాంత వాతావరణానికి మారుపేరైన స్వీడన్‌లో కాల్పులు కలకలం రేపాయి. రాజధాని స్టాక్‌హోంకు 200 కిలోమీటర్ల దూరంలోని ఒరెబ్రోలో జరిగిన కాల్పుల ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. నగర శివార్లలోని రిస్‌బెర్గ్‌స్కా వయోజన విద్యా కేంద్రం క్యాంపస్‌లో మంగళవారం మధ్యాహ్నం ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ ప్రైమరీ, అప్పర్ సెకండరీ స్కూళ్లు ఉన్నాయి. ఇక్కడే వలసదారులకు స్వీడిష్ బోధిస్తారు. తరగతులు ముగియడంతో చాలా మంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారని, కాల్పుల సమయంలో అక్కడ కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు సమాచారం. మృతుల్లో కాల్పులకు తెగబడిన వ్యక్తి కూడా ఉన్నాడు. అతడొక్కడే ఈ దారుణానికి పాల్పడినట్లుగా భావించడం లేదని పోలీసులు తెలిపారు. దుండగుడిని గుర్తించాల్సి ఉందన్నారు. గాయాలతో చికిత్స పొందుతున్న వారి సంఖ్యను పోలీసులు వెల్లడించలేదు. ఘటన ప్రాంతంలో భీతావహ పరిస్థితిని బట్టి చూస్తే మరణాల సంఖ్యను కచ్చితంగా చెప్పలేమని ఓ అధికారి చెప్పడం గమనార్హం. దారుణానికి దారి తీసిన కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు చెప్పారు. ప్రస్తుతానికైతే ఉగ్ర లింకులున్నట్లు చెప్పలేమన్నారు. అధికారులు మృతులను గుర్తించే పనిలో ఉన్నారు.

## నా జోలికొస్తే.. ఇరాన్ సర్వ నాశనమవుతుంది: ట్రంప్




**వాషింగ్టన్:** అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తుందన్న వార్తల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌పై గరిష్ఠ ఒత్తిడి తెచ్చే విధానాన్ని తిరిగి అమలు చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించారాయన. అందుకు సంబంధించిన ప్రతిపాదనపై ఆయన సంతకం కూడా చేశారు. అదే సమయంలో.. ఇరాన్ గనుక తనను చంపాలని చూస్తే తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో కూడా ఆయన హెచ్చరించారు. గతంలో.. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరాన్‌పై డొనాల్డ్ ట్రంప్ గరిష్టంగా ఆంక్షలు విధించడం తెలిసిందే. అయితే.. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక ఇరాన్ మళ్లీ అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని అంతర్జాతీయ మీడియా సంస్థలు ప్రముఖంగా కథనాలు ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భేటీకి ముందు ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన తొలి హయాంలో టెహ్రాన్‌పై వాషింగ్టన్ అమలుచేసిన కఠిన విధానాన్ని పునరుద్ధరించే అధ్యక్ష మెమోరాండమ్‌పై ఆయన సంతకం చేశారు.

## కుంభమేళాపై డీకే శివకుమార్ కీలకవ్యాఖ్యలు

**బెంగళూరు:** కుంభమేళాకు వెళ్లడంపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్(డీకేఎస్) కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కుంభ మేళాకు వెళ్లి పవిత్ర స్నానమాచరించడం అనేది తన వ్యక్తిగత విషయమని చెప్పారు. ఈ మేరకు ఆయన బుధవారం(ఫిబ్రవరి 5) మీడియాతో మాట్లాడారు. కుంభమేళాకు వెళ్తానని తాను చెప్పడంపై కర్ణాటక ప్రతిపక్షనేత ఆర్.అశోక్ చేసిన విమర్శలకు శివకుమార్ ఘాటుగా స్పందించారు. ఏఐసీసీ చీఫ్ ఖర్గే కుంభమేళాపై చేసిన వ్యాఖ్యలకు తన కుంభమేళా పర్యటనకు లింకు పెట్టడంపై శివకుమార్ మండిపడ్డారు. అశోక్ కాదు ప్రధాని మోదీ, అమిత్ షా ఈ విషయంపై మాట్లాడితేనే తాను సమాధానం చెప్తానన్నారు. గంగా,కావేరీ,కృష్ణా నదులు ఎవరికీ చెందినవి కాదని, నీటికి రంగు రుచి ఉండదన్నారు. అశోక్ తనపై కాదని, ప్రధాని కుంభమేళాకు వెళ్లి స్నానం చేసిన అంశంపై విమర్శలు చేయాలని సూచించారు.






## అందుకు వెనుకాడుతున్న సహజీవన జంటలు..!

డెహ్రాడూన్:ఉత్తరాఖండ్‌లో యూనిఫామ్ సివిల్‌కోడ్(యూసీసీ) జనవరి 27న అమలులోకి వచ్చింది. ఈ చట్టం ద్వారా అన్ని మతాల్లోని వ్యక్తులకు వివాహం,ఆస్తిహక్కులు తదితర అంశాల్లో ఒకే రకమైన నిబంధనలు అమలు చేస్తున్నారు. ఏ మతంలోనూ బహుభార్యత్వాన్ని యూసీసీ అనుమతించదు. వీటికితోడు యూసీసీ కింద సహజీవనాలను సైతం రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎవరైనా పెళ్లి చేసుకోకుండా కలిసి ఉండే జంటలు దరఖాస్తు చేసుకుని తమ సహజీవనాన్ని నమోదు చేసుకోవాలి. అయితే సహజీవనాల నమోదుకు ఇప్పటివరకు 5 దరఖాస్తులు రాగా కేవలం ఒక సహజీవనం మాత్రమే రిజిస్టర్ అయింది. అయితే సహజీవనాల నమోదుకు పెద్దగా స్పందన లేదన్న వాదన కొంత మంది వినిపిస్తున్నారు. దీనిని మరికొంత మంది వ్యతిరేకిస్తున్నారు. చట్టంపై ప్రజల్లో అవగాహన రావడానికి సమయం పడుతుందంటున్నారు. సహజీవనాల నమోదుకు చాలా మంది ఇష్టపడడం లేదన్న వాదనా ఉంది. అయితే సహజీవనం నమోదు చేసుకోకపోతే యూసీసీ కింద జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సహజీవనాల నమోదును చాలా మంది వ్యతిరేకించినప్పటికీ ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. శ్రద్ధావాకర్ తరహా ఘటనలు పునరావృతం కావద్దంటే సహజీవనాల నమోదు తప్పనిసరన్న నిబంధనను తీసుకువచ్చింది.

# మరి ఇంత అన్యాయమా?..
## కోర్టు మెట్లెక్కిన విజయ్ మాల్యా



బ్యాంకులకు వేల కోట్లు ఎగనామం పెట్టి విదేశాలకు పరారైన విజయ్ మాల్యా కర్ణాటక కోర్టును ఆశ్రయించారు. తాను వ్యాపార నిమిత్తం భారత్‌లోని పలు బ్యాంకుల్లో చేసిన అప్పు కంటే.. అవి తన వద్ద నుంచి వసూలు చేసిన మొత్తం ఎన్నో రేట్లు ఎక్కువగా ఉందని ఆరోపించారు. కాబట్టి రికవరీ చేసిన మొత్తానికి సంబంధించిన అకౌంట్ స్టేట్ మెంట్‌ను అందించేలా బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని మాల్యా తన పిటిషన్‌లో కోరారు. బ్యాంకులకు రూ.వేల కోట్ల రుణాలను చెల్లించకుండా దేశం వదిలి పారిపోయిన విజయ్ మాల్యా తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ కర్ణాటక హైకోర్టు జస్టిస్ ఆర్ దేవదాస్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా మాల్యా తరపున సీనియర్ న్యాయవాది సాజన్ పూవయ్య తన వాదనల్ని కోర్టుకు వినిపించారు. కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ రూ.6,200 కోట్ల అప్పు చేసిందని.. అందుకు బ్యాంకులు రూ.14,000 కోట్లు రికవరీ చేశాయని అన్నారు. ఈ విషయం గురించి లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు. మాల్యాకు చెందిన రూ.14, 131 కోట్ల విలువైన ఆస్తులను బ్యాంకులు రికవరీ చేశాయని, ఆయన తీసుకున్న రుణంలో దాదాపు రూ.10, 200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి కూడా తెలిపారు. కాబట్టి బ్యాంకులు తీసుకునే తదుపరి రికవరీ చర్యలపై తాత్కాలిక స్టే విధించాలని, అన్నీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు అందించాలని మాల్యా కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం.. ఈ అంశంపై స్పందించాలంటూ ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు సహా 10 బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 13లోగా స్పందన తెలియజేయాలంటూ గడువు విధించింది.



# హరి హర వీరమల్లుతో పాన్ ఇండియా విజయం పక్కా..

## ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం 'హరి హర వీరమల్లు' ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం. రత్నం, 'హరి హర వీరమల్లు'తో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భారత దేశం గర్వించదగ్గ నిర్మాతలలో ఒకరు ఎ.ఎం. రత్నం. కేవలం నిర్మాతగానే కాకుండా గీత రచయితగా, రచయితగా, దర్శకుడిగా తెలుగు, తమిళ సినీ పరిశ్రమలలో తనదైన ముద్ర వేశారు. ఎ.ఎం.రత్నం 1953 ఫిబ్రవరి 4వ తేదీన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. సినిమానే తన జీవితంగా భావించి, అసాధారణ కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ భారతీయ సినీ దిగ్గజాలతో ఒకరిగా నిలిచారు. కర్తవ్యం వంటి మహిళా సాధికారత సబ్జెక్ట్‌తో నిర్మాతగా ప్రయాణాన్ని ప్రారంభించిన ఎ.ఎం.రత్నం, తొలి చిత్రంతోనే చరిత్రలో నిలిచిపోయే అడుగు వేశారు. నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తన సినీ ప్రయాణంలో ఆయన ఎల్లప్పుడూ నైతికత, సామాజిక బాధ్యతను కొనసాగించారు. సమాజంపై చెడు ప్రభావాన్ని చూపించే చిత్రాలను ఎ.ఎం.రత్నం ఎప్పుడూ నిర్మించలేదు. కుటుంబ విలువలు, ఐక్యత గురించి చెప్పే పెద్దరికం, సంకల్పం వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు ఎ.ఎం.రత్నం. నిర్మాతగా కూడా నైతికత, సామాజిక బాధ్యతతో ఇండియన్, నట్పుక్కాగ, కథలర్ దినం, ఖుషి, బాయ్స్, గిల్లి, 7/G రెయిన్‌బో కాలనీ వంటి చిత్రాలను నిర్మించారు. మెగా బడ్జెట్ చిత్రాల నిర్మాతగా పేరుగాంచిన ఈ దిగ్గజ నిర్మాత, ఎ.ఆర్. రెహమాన్, శంకర్ వంటి భారతీయ సినిమా దిగ్గజాలతో పలు సినిమాలకు చేతులు కలిపారు. అలాగే స్నేహం కోసం చిత్రానికి మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేశారు. ఎన్నో గొప్ప చిత్రాలను అందించిన ఎ.ఎం.రత్నం మూడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, రెండు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులతో పాటు మరెన్నో ప్రశంసలను గెలుచుకున్నారు.


# గజిని సినిమా హీరోయిన్ గుర్తుందా?..

కొన్ని సినిమాలకు ఎక్స్‌పైరీడేట్ అంటూ ఉండదు. ఎన్ని సార్లు చూసినా సరే.. మళ్లీ కొత్తగా చూస్తున్న ఫీలింగే కలుగుతుంది. అలాంటి సినిమాల్లో గజిని ఒకటి. ఇప్పటికే ఈ సినిమాను మనం ఎన్నో సార్లు చూసుంటాం. అయినా సరే, మళ్లీ టీవీల్లో వస్తుందంటే ఛానల్ కూడా ఛేంజ్ చేయకుండా చూస్తుంటాం. అంతటి రిపీట్ వాల్యూ ఉన్న సినిమా ఇది. అసలు ఒక సినిమాకు 24 క్రాఫ్ట్‌లు ది బెస్ట్ అవుట్ పుట్ ఇస్తే ఏ రేంజ్‌లో ఉంటుందంటే ఎగ్జాంపుల్‌గా ఈ సినిమా గురించి చెప్పచ్చు. సూర్య హీరోగా ఆసిన్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా అప్పట్లో తమిళనాట అరివీర భయంకర హిట్టు. అంతెందుకు సూర్యకు తెలుగులో విపరీతమైన మార్కెట్ తెచ్చిపెట్టింది కూడా ఈ సినిమానే. ఇక హీరోయిన్‌గా ఆసిన్‌కు ఈ మూవీ ఒక రేంజ్‌లో క్రేజ్ తెచ్చిపెట్టింది. అప్పటికే తెలుగులో ఆసిన్‌కు తిరుగులేని క్రేజ్ ఉంది. ఇక గజిని సినిమా ఏకంగా దక్షిణాదిన స్టార్ హీరోయిన్‌ను చేసింది. అసలు ఈ సినిమాలో ఆమె యాక్టింగ్‌కు ఫిదా అవని ప్రేక్షకుడు లేడు. కల్పనగా టెర్రిఫిక్‌గా యాక్టింగ్ చేసింది. ఇక ఆసిన్ తెలుగులో అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి, శివమణి, లక్ష్మీ నరసింహా, ఘర్షణ.. ఇలా వరుస సినిమాతో తెలుగులో తిరుగులేని స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగులో చివరగా హాసిన్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'అన్నవరం' సినిమాలో నటించింది. కేవలం తెలుగు, తమిళంలో మాత్రమే కాదు.. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్‌గా కొన్నేళ్ల పాటు నిలిచింది. గజిని, రెడి, హౌజ్‌ఫుల్ 2.. ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. చెప్పాలంటే.. చివరగా ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ బాలీవుడ్‌వే. ఇక ఈ బ్యూటీ ప్రస్తుతం ఎక్కడుంది, ఏం చేస్తుంది అని జనాలు తెగ సెర్చ్ చేస్తున్నారు. ఆసిన్ 2016లో మైక్రోమాక్స్ కోఫౌండర్ రాహుల్ శర్మను పెళ్ళి చేసుకుంది. వీళ్లకి అరిన్ అనే ఒక పాప ఉంది. ప్రస్తుతం ఆసిన్ తన పర్సనల్ లైఫ్‌లో చాలా హ్యాపీగా గడుపుతుంది.



# వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్‌గా తిరువీర్

జార్జిరెడ్డి, పలాస 1978 సినిమాలతో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తిరువీర్. 'మసూద' సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. థియేటర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన తిరువీర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు తిరువీర్. లీడ్ యాక్టర్‌గా సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్న ఈ తిరువీర్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో. రాహుల్ శ్రీనివాస్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు తిరువీర్. ఫొటోగ్రాఫర్ పాత్రలో నటించడం ఆసక్తికర విషయం. నేను పలు సార్లు నా ఫోన్‌తో ఫొటోలు తీసేవాడిని. కానీ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌గా నటిస్తుండటం కొంచెం సవాల్‌తో కూడుకున్నది. కెమెరాను ఎలా హ్యాండిల్ చేయాలి.. డిఫరెంట్ బాడీ యాంగిల్స్, కదలికలను ఎలా కెమెరాలో బంధించాలో నేర్చుకోవాల్సి వచ్చిందన్నాడు తిరువీర్. కాగా మసూద సక్సెస్ తర్వాత ఆచితూచి కథలను ఎంచుకున్నట్టు.. అదృష్టవశాత్తు దర్శకనిర్మాతలు నా పర్సనాలిటీకి సూట్ అయ్యే పాత్రలతో వస్తున్నారు. నా పాత్రల్లో జీవించేందుకు థియేటర్ బ్యాక్‌గ్రౌండ్ చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చాడు తిరువీర్. ఈ క్రేజీ యాక్టర్ మరోవైపు భగవంతుడు సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తయినట్టేనని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.



## క్రీడా వార్తలు | SPORTS NEWS



# ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత నీ ఫ్యూచరేంటో చూసుకో..

## రోహిత్‌కు స్పష్టం చేసిన బీసీసీఐ.. కోహ్లికి మరింత సమయం!

ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ టీమిండియాలో ఉంటాడా లేదా అన్నదానిపై బీసీసీఐ కీలకమైన హింట్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. తన భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా రోహిత్ కు బోర్డు సూచించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టు వెల్లడించింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత నీ ఫ్యూచరేంటో చూసుకో..: రోహిత్‌కు స్పష్టం చేసిన బీసీసీఐ.. కోహ్లికి మరింత సమయం! టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భవిష్యత్తుపై బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ అతని కెరీర్లో చివరిది అవుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన రిపోర్టు ప్రకారం.. ఈ మెగా టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా రోహిత్ కు బీసీసీఐ స్పష్టం చేసింది. విరాట్ కోహ్లికి మాత్రం మరింత సమయం దక్కనుంది.

### రోహిత్ శర్మకు ఛాంపియన్స్ ట్రోఫీ చివరిదా?

స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో వైట్ వాష్, ఆస్ట్రేలియా గడ్డపై టెస్ట్ సిరీస్ ఓటమి, ఫామ్ లేమితో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు ఏం చేయబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ మెగా టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై రోహిత్ నిర్ణయం తీసుకోవాలని బీసీసీఐ స్పష్టం చేసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టు తెలిపింది. "గత సెలెక్షన్ కమిటీ మీటింగ్ లోనే సెలెక్టర్లు, బీసీసీఐ సభ్యులు రోహిత్ శర్మతో ఈ విషయంపై చర్చించారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్తు ఎలా ఉండాలన్నది తనే నిర్ణయించుకోవాలని సూచించారు. వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్, వన్డే వరల్డ్ కప్ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ కు ఓ ప్రత్యేకమైన ప్రణాళిక ఉంది. అందరూ అందుకు అనుగుణంగా ఉండాలని భావిస్తోంది" అని బోర్డు వర్గాలు వెల్లడించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టు తెలిపింది. 38 ఏళ్ల రోహిత్ శర్మ మరెంతో కాలం ఆడే అవకాశాలు కనిపించడం లేదు. ముఖ్యంగా వరుస ఓటములు, ఫామ్ లేమితో అతని కెరీర్ అర్ధంతరంగా ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే టీ20 క్రికెట్ కు అతడు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు ఇంగ్లండ్ తో మూడు వన్డేల సిరీస్, తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యద్భుతమైన ప్రదర్శన ఇస్తే తప్ప రోహిత్ ఆ తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అవకాశాలైతే కనిపించడం లేదు.

### విరాట్ కోహ్లికి మరింత సమయం

రోహిత్ శర్మలాగే మరో సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా కొన్నాళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. అయితే రోహిత్ లాగా కాకుండా కోహ్లికి మరింత సమయం ఇవ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు కూడా ఈ రిపోర్టు తెలిపింది. రోహిత్ కంటే కోహ్లి ఓ ఏడాది చిన్నవాడు. అతని ఫిట్‌నెస్ పరంగా చూసినా మరో వన్డే వరల్డ్ కప్ వరకూ ఆడగలడు. అయితే అది జరగాలంటే అతనికి కూడా ఇంగ్లండ్ తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ కీలకం కానున్నాయి. తనకు బాగా అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్ కావడంతో కోహ్లి తనను తాను నిరూపించుకోవడానికి ఇదే మంచి సమయం. అయితే టెస్టుల విషయంలోనూ కోహ్లికి మరో ఛాన్స్ ఇవ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. ఆ లెక్కన అతడు ఇంగ్లండ్ టూర్ కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

# ఐపీఎల్ సీజన్‌కు ముందు సన్‌రైజర్స్ ఓపెనర్స్ భీకర ఫామ్..

## ఐసీసీ ర్యాంకింగ్‌ల్లో టాప్-2లో ఇద్దరు

40 నుంచి 2.. ఐసీసీ ర్యాంకింగ్‌ల్లో రాకెట్‌లా దూసుకొచ్చిన అభిషేక్ శర్మ.. వరుణ్ చక్రవర్తి కూడా.. భారత యంగ్ స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో ఓ రేంజ్ ఫామ్‌లో ఉన్నాడు. చెలరేగి ఆడుతున్నాడు. గతేడాది ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున దుమ్మురేపి టీమిండియాలోకి వచ్చిన ఈ యువ సంచలనం అదే మరింత ధనాధన్ హిట్టింగ్‌తో రెచ్చిపోతున్నాడు. ఇంగ్లండ్‌తో ఇటీవల టీ20 సిరీస్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సిరీస్‌లో చివరిదైన ఐదో టీ20లో అభిషేక్.. ఇంగ్లండ్ బౌలర్లను అభిషేక్ వీరబాదుడు బాదేశాడు. కేవలం 54 బంతుల్లోనే 135 పరుగులు చేసి విశ్వరూపం చూపించాడు. దీంతో ఐసీసీ తాజా టీ20 బ్యాటింగ్ ర్యాంకుల్లో అభిషేక్ ఏకంగా 40 నుంచి 2వ ర్యాంకుకు రాకెట్‌లా దూసుకొచ్చాడు. ట్రావిస్ హెడ్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌కు ముందు ఈ ఇద్దరి ఫామ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో జోష్ నింపుతోంది.

### టాప్-2లో సన్‌రైజర్స్ ఓపెనర్స్

ఐసీసీ నేడు (ఫిబ్రవరి 5) తాజాగా టీ20 క్రికెట్ ర్యాంకింగ్స్ వెల్లడించింది. టీ20 బ్యాటర్ల విభాగంలో అభిషేక్ శర్మ రెండో ర్యాంకుకు దూసుకొచ్చేశాడు. గత ర్యాంకింగ్‌ల్లో 40వ స్థానంలో ఉన్న అభిషేక్ ఏకంగా 38 ర్యాంకులు ఎగబాకాడు. 829 రేటింగ్ పాయింట్లతో రెండో ర్యాంకుకు శరవేగంగా వచ్చేశాడు. మొదటి ర్యాంకులో ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ (855 పాయింట్లు)కు కేవలం 26 పాయింట్లలో దూరంలోకి వచ్చేశాడు. ఐపీఎల్‌లో ఈ ఇద్దరూ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లే. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ వచ్చే నెలలోనే మొదలుకానుండగా.. అభిషేక్, హెడ్ చెలరేగి ఆడుతుండటం హైదరాబాద్ ఫ్రాంచైజీలో మరింత జోష్ ఉండనుంది.



# వరుణ్ 2.0

## రీఎంట్రీలో అదరగొడుతున్న మిస్టరీ స్పిన్నర్



ప్రపంచ క్రికెట్‌లో మిస్టరీ స్పిన్నర్లకు కొదవలేదు. అయితే వారిలో ఒకరిద్దరు మినహా మిగిలినవారు ఎంత త్వరగా గుర్తింపు సాధించారో అంతే త్వరగా తమ లయను కోల్పోయి కెరీర్ మధ్యలోనే కనుమరుగైపోయారు. ఏడాదికాలంగా నిలకడగా రాణిస్తున్న భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. తనదైన బౌలింగ్ శైలితో 2021లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వరుణ్.. ఆరంభంలోనే దారుణమైన అవమానాలను ఎదుర్కొన్నాడు. 'ఇలాంటి బౌలర్ మా దేశంలో గల్లీకొకడు ఉన్నాడు. చిన్నప్పుడు రబ్బర్ బాల్ క్రికెట్ ఆడినప్పుడే ఇటువంటి బౌలింగ్‌ను చీల్చి చెండాడాం'అంటూ పాకిస్థాన్ మాజీ క్రికెటర్ల వెక్కిరింతలతో అతడి కెరీర్‌కు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. 2021లో దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ (వరుణ్‌కు అది అతడి కెరీర్‌లో నాలుగో టీ20)లో అశ్విన్, చాహల్ వంటి స్పిన్నర్లను కూడా పక్కనబెట్టిన టీమ్ మేనేజ్‌మెంట్.. వరుణ్‌కు అవకాశాన్నిచ్చింది. కానీ ఆ మ్యాచ్‌లో బాబర్, రిజ్వాన్ మెరుపులకు వరుణ్ తేలిపోయాడు. ఆ టోర్నీ తర్వాత జాతీయ జట్టుకు దూరమైన అతడు.. మూడేండ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చి నిలకడగా రాణిస్తూ పొట్టి ఫార్మాట్‌లో కీలక స్పిన్నర్‌గా ఎదుగుతున్నాడు. స్వదేశంలో బంగ్లా సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చిన వరుణ్.. పేస్‌కు అనుకూలించే దక్షిణాఫ్రికా పిచ్‌లపైనా అంచనాలకు మించి రాణించాడు. 4 మ్యాచ్‌లలో 12 వికెట్లు తీసిన ఈ చెన్నై స్పిన్నర్.. ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో ఏకంగా 14 వికెట్లు పడగొట్టి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com